ఆంధ్ర గ్రంథమాల ప్రచురణలు
జానపాయక (పిల్లలపాట) రు 2—00
చిత్ర వ్యథ " 1—50
మనిషిలో మనిషి " 1—25
మహావీరుడు వర్ధమానుని చరిత్ర 0—75
స్టాకు కొద్దిగా వున్నవి :: త్వరపడండి:
వ్యాపారము, పోస్టేజి, రిజిస్ట్రేషనులు ప్రత్యేకము. (రిజిస్ట్రేషనులేగ వంపవలసినవి, దగ్గరి రిజిస్ట్రేషన్ తెలుపవలెను.)
మేనేజరు, ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు—1.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd: H. No: 506 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53 సంచిక 336

ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగాను నమ్మకముగాను తయారుచేయు సంస్థ
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు
బ్రాంచి:- 501 మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

విజయవాడ సోమవారం 13-3-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు: 12 పైసలు

పార్లమెంటు పార్టీ నాయకత్వానికి ఇందిరాగాంధి ఏకగ్రీవ ఎన్నిక

పార్టీ సమావేశంలో మొరార్జీ ప్రతిపాదనకు జగ్‌జీవనరాం సమర్థన | ఇందిరకు హృదయపూర్వక సహకారం

రాష్ట్రపతితో సమావేశం

శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయిన అనంతరం రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకొన్నారు.

దేశాన్ని ఎన్నో అయిదు సంవత్సరాలపాటు పరిపాలించేందుకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేత కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కొత్త నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధిని కోరారు.

అంతకుముందు శ్రీమతిగాంధి ఎన్నికను నిరించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్య నిర్వాహకులు రాష్ట్రపతికి అధికారికంగా తెలియజేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఎన్నికను గురించి తెలియజేయడంకోసం శ్రీ సత్యనారాయణ సిన్హా, శ్రీ సురేంద్ర మోహన్‌ఘోష్, శ్రీ బి. గోపాలరెడ్డి, శ్రీ కె. సి. పంత్, శ్రీ కె. ఎస్. రావుస్వామి, శ్రీ రఘునాథ్‌సింగ్‌లు రాష్ట్రపతిని కలుసుకున్నారు.

శ్రీ జగజ్జీవనరాం

కొత్త మంత్రివర్గ నిర్మాణానికి రాష్ట్రపతినుంచి ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 12.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి నేడు ఎన్నికయ్యారు. ఆ విధంగా ఆమె మరో అయిదు సంవత్సరాలపాటు ప్రధానమంత్రి పదవిని కొనసాగించడానికి పాలకవర్గం ఆమోదాన్ని పొందింది.

పార్టీ నాయకత్వానికి శ్రీమతి గాంధీ పేరును శ్రీ మొరార్జీదేశాయ్ ప్రతిపాదించగా, శ్రీ జగ్‌జీవన్ రామ్ బలపరిచారు.

పాత మంత్రివర్గం రాజీనామాను రాష్ట్రపతి నేడు ఆమోదించారు. కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రధాని 'ఇందిరాగాంధీని రాష్ట్రపతి ఆహ్వానించారు.

కొత్తగా ఎన్నికయిన సభ్యులతోను, ఇతర ప్రముఖులతోను నిండిపోయిన పార్లమెంటు సెంట్రల్ హాలు, శ్రీమతి గాంధి పేరును శ్రీ దేశాయ్ ప్రతిపాదించినప్పుడు హర్షధ్వానాలతో ప్రతిధ్వనించిపోయింది.

సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ శ్రీమతి ఇందిర పేరును ప్రతిపాదించిన శ్రీ మొరార్జీజీ కొత్త నాయకురాలికి జవసహకారం, విధేయత లభించగలవని వాగ్దానంచేశారు. నాయకత్వం ఎన్నిక కార్యక్రమం యావత్తూ అయిదు నిముషాలలో ముగిసింది.

పార్టీ నాయకత్వం ఎన్నికకు సంబంధించిన ముగ్గురు ప్రముఖ వ్యక్తులు, శ్రీ కామరాజ్, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీమతి ఇందిరాగాంధీలు హాలులోనికి అడుగుపెట్టగానే సభ్యులు, యితరులు పెద్దపెట్టున హర్షధ్వానాలు చేశారు. తద్వారా వారు నాయకత్వం ఎన్నికలో ఏకగ్రీవత్వం సాధనవల్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఎన్నిక అనంతరం ప్రసంగించిన ప్రముఖులందరూకూడా పార్టీలో సమైక్యం అత్యవసరమని ఉద్బోధించారు.

శ్రీమతి ఇందిరాగాంధికి అప్పగించబడిన బాధ్యత 'ముళ్ళ కిరీటం' వంటిదని శ్రీ దేశాయ్ అభివర్ణించారు. 'అయితే ఈ ముళ్ళ కిరీటం బాధను భరించవలసింది మనమే. ఆమె కడుపున్న విషయాన్ని సభ్యులు గుర్తుంచుకొనాలి'' అని ఆయన చెప్పారు.

పార్లమెంటు ఉభయ సభలలోని కాంగ్రెస్ సభ్యులు కొత్త నాయకుని ఎన్నికకు నిర్ణయించిన సమయం (ఉదయం 11 గంటలు) కంటే అరగంటముందుగా సెంట్రల్ హాలుకు చేరుకోడం ప్రారంభించారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ ఎనభైన్ వయస్సులోడుగా 10.45 గంటలకు సెంట్రల్ హాలుకు వచ్చారు. ఆయన లోపలికి రాగానే అక్కడ చేరివున్న సభ్యులందరూ మిన్ను ముట్టేటట్లు హర్షధ్వనాలు చేశారు. శ్రీ దేశాయ్ ఎన్నికల నిర్వహణాధికారి బల్లప్రక్కన గల స్థానంలో కూర్చున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సమావేశం ప్రారంభం కావడానికి అయిదునిముషాలు ముందుగా వచ్చారు. అంతకుముందు శ్రీజగ్‌జీవన్‌రామ్‌కూడా వచ్చారు. శ్రీ కామరాజ్‌వెంట కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ కూడా వున్నారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి సభ్యుల హర్షధ్వానాలమధ్య శ్రీ కామరాజును పుష్పమాలాంకృతుని చేశారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నిక సమయానికి రెండు నిముషాల ముందుగా వచ్చారు. ఆమె ముదురు ఎరుపురంగు చీరెను ధరించింది. శ్రీ సత్యనారాయణ సిన్హాతోపాటు పలువురు ఆమెకు స్వాగతమిచ్చారు. సిన్హా ఆమెను పార్టిషోనుంచి హాలులోకి తోడ్కొని వచ్చారు.

శ్రీ కామరాజ్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇలా అన్నారు:

''శ్రీమతి ఇందిరాగాంధిని పార్టీ నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకొనడానికి ఇక్కడ సమావేశమయ్యాము. ఎన్నికను నిర్వహించవలసిందిగా శ్రీ ఎ. కె. సేన్‌ను నేను కోరుతున్నాను.

శ్రీ దేశాయ్ లేచి హిందీలో మాట్లాడుతూ పార్టీ నాయకత్వానికి శ్రీమతి ఇందిరాగాంధి పేరును ప్రతిపాదిస్తున్నందుకు ఆనందంతో సంతోషంగా వున్నారు.

శ్రీ అశోక్ సేన్ నామినేషన్ల కోసం విజ్ఞప్తి చేసినప్పుడు శ్రీ దేశాయ్ శ్రీమతి గాంధి పేరును ప్రతిపాదించారు.

''మిత్రులారా! పార్టీ నాయకత్వానికి "సదరి ఇందిర" (ఇందిరా బహెన్) పేరును నేను ఎంతో సంతోషంతో ప్రతిపాదిస్తున్నాను. నా ప్రతిపాదనను మీరు కూడా అంతా సంతోషంతో ఆమోదించగలరని విశ్వసిస్తున్నాను.'' అని శ్రీ దేశాయ్ అన్నారు.

శ్రీమతి ఇందిర పేరును ప్రతిపాదించినప్పుడు, ఆమె ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటించినప్పుడు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వనులు చేశారు.

ఇదేవిధంగా ప్రతిపాదనలు పునరావృతం అయినప్పుడు శ్రీ సేన్ ప్రకటనలను అడిగారు. సభ్యులు పెట్టున పెద్దగా "అయ్యేయ్" అంటూ అరచారు. శ్రీమతి గాంధి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ప్రకటించినప్పుడు సభ్యులు పెద్దపెట్టున హర్షధ్వనులు చేశారు.

(మిగతా 5 వ పేజీలో)



మంత్రివర్గంలో పాతవారికి, కొత్తవారికి కూడా ప్రాతినిధ్యం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12:

తన మంత్రివర్గంలో కొత్తవారికి, పాతవారికి కూడా ప్రాతినిధ్యం వుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ఎత్రికా విలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

తన మంత్రివర్గం ఎప్పుడు ప్రకటించబడేది తాను సూచించజాలనని, దీనికి కాలవ్యవధి ఏదీ నిర్ణయించబడలేదని, అయితే కొత్త పార్లమెంటు సమావేశానికి ముందు (లోక్‌సభ మార్చి 16వ సమావేశమవుతుంది) ఇది జరుగగలదని ఆమె కొన్ని ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

ప్రశ్న: ఎన్నికలలో అధికార పక్షానికి పరాజయం సంభవించినందువల్ల మారిన పరిస్థితుల దృష్ట్యా, మీ మంత్రివర్గాన్ని నిర్ణయించుకోవేందుకు మీరిక ప్రాధాన్యతను చేయనైనా అవలంబించడం అవసరమని మీరు భావిస్తున్నారా? మీరు కొత్తవారిని చేర్చుకుంటారా? లేక అనుభవజ్ఞులైన పాతవారితోనే నిర్వహిస్తారా?

సమాధానం: నేను ఎల్లప్పుడూ కొత్తవారిని చేరుకొనడంవల్ల నేను గమనిస్తాను. అయితే అనుభవజ్ఞుల సహకారాన్ని చేర్చుకొనవలసి ఉంది. అందువల్ల పాతవారు, కొత్తవారుకూడా ఉండాలని నేను అనుకొంటున్నాను.

ప్రశ్న: మీ మంత్రివర్గ నమూనాను నిర్ణయించుకునేటప్పుడు మీరు పార్లమెంటరీ పాతినిధ్యంతో కూడిన పాత సంప్రదాయాలను అనుసరించి, రాష్ట్రీయ పెత్తందారుల పత్రికలకు లొంగిపోతారా? లేక అభ్యుదయ విజ్ఞత, దక్షత, రాజకీయ సంబంధమైన నిబంధనలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారా?

సమాధానం: మంత్రివర్గాన్ని గురించి మరేమి ప్రశ్నలు వేయవద్దు.

ప్రశ్న: మంత్రివర్గం పెద్దదిగా ఉంటుందా? చిన్నదిగా ఉంటుందా? ముఖ్యమైన మంత్రిత్వశాఖల పునర్వ్యవస్థీకరణ విషయంలో పరిపాలనాసంస్కరణ సంఘం కొన్ని సూచనలను చేస్తున్నట్లు

(మిగతా 5 వ పేజీలో)



ఇందిరకు హృదయపూర్వక సహకారం

కాంగ్రెసు ఎం. పి. లకు కామరాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 12

దేశాన్ని ఎదుర్కొంటున్న అతి జటిలమైన సమస్యలు పరిష్కరించే గురుతర బాధ్యతను స్వీకరించిన శ్రీమతి ఇందిరా గాంధీ హృదయపూర్వకంగా, పూర్తి సహకారం లభించజేయవలసిందని, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు, శ్రీమతి గాంధీ పార్లమెంటు కాంగ్రెసు పార్టీ నాయకురాలుగా ఎన్నికైన అనంతరం పార్టీసభ్యులకు విజ్ఞప్తి చేశారు

"మనకు విజయం చేకూర్చే బాధ్యతను ఆమెపై ఉంచాం" అని కూడా శ్రీ కామరాజు, పార్లమెంటు పార్టీ నాయకుని ఎన్నిక పూర్తి అయిన వెనువెంటనే ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ కామరాజ్ విజ్ఞప్తిని సభికులు హర్షధ్వనాలు చేశారు.

ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పొందిన పరాజయాలను ప్రస్తావించి, ప్రజల ఆశలు, అభిప్రాయాలు ఏమిటో కనుగొనవలసిన బాధ్యత పార్టీకి కలదని కాంగ్రెసు అధ్యక్షుడనన్నారు.

ప్రజల అభిప్రాయాలను నెరవేర్చేందుకు సత్వరం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

''ఇప్పుడు మనపై ఉన్న గురుతర బాధ్యత ఇదే''నని కూడా ఆయన అన్నారు.

''మనం చేసిన విధానాలను, కార్యక్రమాలను జాగ్రత్తగా పరిశీలించవలసి వుంది. అవసర

(మిగతా 5 వ పేజీలో)

పాత విధానాలలో అవసరమైనమార్పులు

ప్రధాని ఇందిర ప్రకటన: ప్రజాస్వామ్య సోషలిజం విబంధవిధానం కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 2

దేశంలో ప్రజాస్వామ్య సోషలిజాన్ని, విదేశాలలో విబంధ విధానాన్ని తమ ప్రభుత్వం కొనసాగించగలదని శ్రీమతి ఇందిరాగాంధి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకురాలిగా తిరిగి ఎన్నిక అయినవెంటనే ప్రకటించారు

''హైదరాబాద్ భవనం'' లో పత్రికా విలేఖరులతో శ్రీమతి ఇందిరాగాంధి ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య సోషలిజం, విబంధ విధానం మార్గాన్ని అనుసరించడంలోనే భారత్ అనేక్తి చూపుతున్నదని, అయితే అప్పుడప్పుడు విధానాలను పునఃపరిశీలన జరపవలసి వుంటుందని, అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకుని పరిశీలన జరపాలని అన్నారు.

ఒక ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, అధిక సంఖ్యాక ప్రజానీకం ఎదుర్కొనే దారిద్ర్య సమస్యను పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అవలంబించవలసివుందని ఈ విధానాన్ని అవలంబించడంద్వారా ప్రజా సంక్షేమాన్ని సాధించగలమని అన్నారు.

నాల్గవ సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా కాంగ్రెస్‌పార్టీ విధానాలు, కార్యక్రమాలు సమీక్షించ వలసిన అవసరత కలదా? అని ప్రశ్నించగా శ్రీమతి గాంధి సమాధానమిస్తూ, పార్టీ సమావేశంలో కాంగ్రెసు అధ్యక్షుడు ఈవరకే ఈ విషయాన్ని గురించి ప్రస్తావించారని, విధానాలు, కార్యక్రమాలు, వాటి అమలుకు ఎప్పటికప్పుడు పునఃపరిశీలన జరపాలని కోరేవారిలో తానొకరినని చెప్పారు.

చైనా, పాకిస్తాన్‌లతో వివాదాల పరిష్కారానికి ఏవైనా చొరవ తీసుకుంటారా? అని ప్రశ్నించగా, అందులో ముఖ్యంగా పొరుగువారితో మైత్రి పూర్వకంగా వ్యవహరించడం భారత్ శ్రేయస్సు దృష్ట్యా అవసరమని ప్రధాని అన్నారు. మేం కృషి కొనసాగిస్తామని, సాధ్యమయినంతవరకు లబ్ధులకొంటామని, వాటి ఒక్కొక్కప్పుడు మనకు సాధ్యపడనప్పుడు పరిస్థితులు వాటంతటవే ఏర్పడతాయి. పరిష్కారంకోసం చేసే ప్రయత్నంలో మనకు ఎప్పుడు విశ్వాసం వుంటుంది అని ఆమె అన్నారు.

ఇతర విధాన విషయాలపై ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి శ్రీమతి గాంధి సంకోచిస్తూ తమ ఇష్టం లేదని విధాన ప్రకటనలు చేయవలసినవారితో చెప్పారు. నేటి పరిస్థితిలోగానీ, ఇతర సందర్భాలలో కూడా ఇదే విధంగా ఎప్పుడూ ఏర్పాటుచేసే వివిధ ఏర్పాటులను గురించి మాట్లాడగలమని ఆమె అన్నారు

ముళ్ళ కిరీటం

న్యూఢిల్లీ, మార్చి 12. ''మనల శ్రీమతి ఇందిరాగాంధి శిరస్సుపై ముళ్ళ కిరీటాన్ని వుంచుతున్నాము'' ఈమాటలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏకగ్రీవంగా ఎన్నకోబడిన వెంటనే శ్రీ మొరార్జీదేశాయి అన్నవి.

హర్షధ్వనుల మధ్య ఆయనవెంటనే ''ఆ ముళ్ళు ఆమెకు గుచ్చుకోకుండా మనం శాయశక్తులా ప్రయత్నించి సహకరిద్దాం.'' ఆయన యింకా ఇలా అన్నారు: శ్రీమతి గాంధి ఎన్ని చిక్కులు ఎదుర్కొన్నా ఆమె బరువుబాధ్యతలను మనమంతా పంచుకోవాలి''

యు.పి.లో కాంగ్రెస్ ప్రభుత్వం

లక్నో, మార్చి 12: యు. పి. శాసనసభ కాంగ్రెస్ పక్షం నాయకుడుగా ఎన్నికైన శ్రీ సి. బి. గుప్తాను మంత్రివర్గ నిర్మాణానికి గవర్నరు శ్రీ విశ్వనాథదాస్ ఆహ్వానించారు. మార్చి 14 వ తేదీ ఆలోగా యు. పి. లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తుంది.

పంజాబు మిశ్రమ మంత్రివర్గం

కమ్యూనిస్టుల చేరిక

చండీగఢ్, మార్చి 11 — పంజాబులో నిర్వహించిన కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గంలో చేరడానికి సంగ్రూరు నియోజకవర్గ ఎం.పి. అయిన ప్రకాశ్ సింగ్ బాదల్ నాయకత్వంలో పనిచేస్తున్న శిరోమణి అకాలీదళ్ పక్షానికి చెందిన ఇద్దరు మంత్రులు మంత్రివర్గంలో చేరాలని నిర్ణయించింది.



పార్టీకంటె వ్యక్తికన్నా దేశం ముఖ్యం: మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 12

నాయకత్వానికి ఏకగ్రీవ నిర్ణయం జరగాలని, శ్రీమతి ఇందిరాగాంధీకి అనుకూలంగా తాము పోటీచేయాలని ఉద్దేశాన్ని విరమించుకున్న శ్రీ మొరార్జీ దేశాయి దేశంయొక్క శ్రేయస్సు పార్టీకన్నా, వ్యక్తికన్నా చాలా ముఖ్యమైనది పెద్దది అన్నారు.

తొలుత హిందీలోను, తర్వాతఆంగ్లంలోను ప్రసంగించారు.

ఆయన ఇట్లా అన్నారు: ''మనం ఏకగ్రీవంగా మనవాయకురాలిని ఎన్నుకుని ఆమె భుజస్కంధాలపై బాధ్యత ఉంచాము. ఈ బాధ్యత చాలా క్లిష్టమైనది. పెద్దది. ఈ క్లిష్టమైన దుష్కరమైన మార్గం గుండా దేశాని నడిపించవలసి ఉంటుంది. ముందెన్నడూ లేనంత దేశం నేడు అనేక రకములైన చిక్కులను కష్టాలను ఎదుర్కొంటున్నది''

''మనమంతాకూడా మన శాయిశక్తుల సమర్థతనంతా వినియోగించి పనిచేయాలి''

దేశంమన్న మనలో మనమన్న సంకుచిత సంకుచితోపేత చిత్తశుద్ధితోనూ ప్రవర్తించి పనిచేయాలని శ్రీ మొరార్జీ కోరారు.

దేశానికి, పార్టీకి నాయకురాలి అవసరం దృష్ట్యా మనం నాయకురాలిమీద ఎక్కువ బాధ్యతలను పెట్టవలసి వచ్చింది. నాయకురాలి పట్ల సహకారం గౌరవం పార్టీ చూపగలదని తాను ఆశిస్తున్నానని శ్రీ మొరార్జీ అన్నారు.

నేడే కొత్త మంత్రివర్గం జాబితా

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తన నూతన మంత్రివర్గం జాబితాను రేపు సాయంకాలం రాష్ట్రపతి డా. జాకీర్ రాధాకృష్ణన్‌కు సమర్పించగలరని ప్రముఖ వర్గాలవల్ల తెలుస్తున్నది.

కొత్త మంత్రివర్గం మార్చి 14వ తేదీన ప్రమాణస్వీకారంచేస్తుందని శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 16వ తేదీన ప్రతిపక్ష నాయకులకు కలుసుకొని సభాపతి ఎన్నిక, తదితర విషయాలను గురించి సంప్రదింపులు జరుపుతారు.

ముళ్ళ కిరీటం

న్యూఢిల్లీ, మార్చి 12. ''మనల శ్రీమతి ఇందిరాగాంధి శిరస్సుపై ముళ్ళ కిరీటాన్ని వుంచుతున్నాము'' ఈమాటలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏకగ్రీవంగా ఎన్నకోబడిన వెంటనే శ్రీ మొరార్జీదేశాయి అన్నవి.

హర్షధ్వనుల మధ్య ఆయనవెంటనే ''ఆ ముళ్ళు ఆమెకు గుచ్చుకోకుండా మనం శాయశక్తులా ప్రయత్నించి సహకరిద్దాం.'' ఆయన యింకా ఇలా అన్నారు: శ్రీమతి గాంధి ఎన్ని చిక్కులు ఎదుర్కొన్నా ఆమె బరువుబాధ్యతలను మనమంతా పంచుకోవాలి''

విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్
టెండరు నోటీసు

రాతి బండలను గనులనుండి తీసి, రవాణా చేయుటకు అనుభవం గల కంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారములలో సీలువేసిన టెండర్లు చీఫ్ ఇంజినీర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారిచే 12—4—1967 తేదీ మ. 3 గంటల వరకు అందుకొనబడి, అదేరోజు మ. 3 .05 గంటలకు టెండరు కమిటీ వారిచే, హాజరైన టెండరర్ల సమక్షమున తెరువబడును.

టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషనులు వగైరా కావలసినవారు టెండరు సెట్టు ఒకటికి రు.2 (రెండు రూపాయలు మాత్రం) వంతున ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి ఆఫీసు పనివేళలు రోజులలో వీనైనా లోభంగా చెల్లించి పొందిన రశీదును చీఫ్ ఇంజినీరు, విశాఖపట్టణం పోర్టు ట్రస్ట్ వారికి దరఖాస్తుతోపాటు జతపరచి పంపి, పొందవచ్చును.

టెండర్లు పెట్టదలచువారు లోగడ మూడు ఏండ్లు యందు రు. 1,00,000 —లకు తక్కువగాకుండా పై పనికి సంబంధించిన పనులు చేసియుండి, ఆ వివరములను దరఖాస్తునకు జతపరచి పంపి, టెండరు ఫారములు పొందవచ్చును. అట్లు చేయనియెడల టెండరు ఫారములు జారీచేయబడవు.

టెండరు ఫారములు వగైరా పోస్టు ద్వారా కావలసినవారు ఒక్కొక్క సెట్టుకు రు. 2 — (రెండు రూపాయలు మాత్రం) ప్యాకింగు మరియు పోస్టు ఖర్చులకుగాను అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం : రు. 1,03,000 —

చీఫ్ ఇంజినీర్,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రకటన

పాట్య గ్రంథాల జాతీయకరణ పథకం క్రింద 1968—69 వ సంవత్సరంలో 10వ తరగతిలో ప్రవేశపెట్టుటకు సెలక్షన్, నిర్ణయాల నిమిత్తం తెలుగు బోధన భాషలో పాట్య గ్రంథాల వ్రాత ప్రతులను పంపాలని కోరుతూ 1966 నవంబరులో వార్తా పత్రికలలో ప్రకటన వెలువడింది. అందులో పేర్కొన్న దిగువ భాషా పాట్య గ్రంథాలకు సంబంధించిన ఆంశాన్ని రద్దు చేస్తూ పై ప్రకటనను సవరించడం జరిగింది.

1. తెలుగు వాచకం (మొదటిభాష)...IX
2. తెలుగు వాచకం(రెండవ భాష) .. IX
3. సంస్కృత రీడర్ ... IX
4. హిందీ వాచకం (రెండవ భాష) ... IX
5. ఇంగ్లీషు రీడర్ ... IX

పైన తెల్పిన (5) ఐదు భాషా వాచకాలకు సంబంధించి మాత్రం వ్రాత ప్రతులను పంపవద్దని పాఠిదారులకు ఇందు మూలంగా తెలియజేయబడుతున్నది. లోగా వెలువడిన ప్రకటనలో పేర్కొన్న మిగతాలు పుస్తకాలకు వ్రాత ప్రతులు పంపవచ్చు.

ఎంట్రీలను పంపాల్సిన ఆఖరుతేదీ లోగడ ప్రకటించిన విధంగానే (31—7—1967) ఉంటుంది.

(సం) ఎ వి రాజగోపాల్

డైరెక్టర్, విద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

అనంతపూరు మునిసిపాలిటీ
టెండరు నోటీసు

ఈ క్రింద వివరించిన వానిని నమ్మకం చేయుటకు అనంతపూరు మునిసిపల్ ఆఫీసులో 27—3—67 తేదీ మ. 4 గంటలవరకు లేక ఆంతకు ముందుగాని ఈ క్రింది సంతకము దారు లేక వారి అధికారము పొందిన వారిచే సీలువేసిన టెండర్లు అందుకొనబడును. (1) నైట్‌సాయిల్ డ్రమ్ములు, పారలు, బక్కెట్లు, పాడి సున్నము, తత పేళ్లు బుట్ట. వగైరాలు (2) దోమల నిర్మూలన తైలము, హై స్పీడ్ ఆయిల్ ట్రాక్టర్ ట్యూబులు మరియు టైరులు, స్ప్రేయింగు పంపులు వగైరాలు (3) కొబ్బరిమూవి మరియు వాషింగ్‌బారు సబ్బులు.

టెండరరు ఒక్కొక్క అయిటమునకు విడి విడిగా తన టెండరు పంపుచూ, ప్రతి టెండరుతో డిపాజిటు క్రింద రు. 100 — చెల్లించవలెను. ఒక్కొక్క అయిటమునకు చెందిన స్పెసిఫికేషనులు వగైరాలను దరఖాస్తుపై ఆఫీసునుండి పొందగలరు.

యు సుబ్బారావు

మునిసిపల్ ఇంజినీర్ & నిర్వాహక ఇన్‌ఛార్జి, అనంతపూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - వేలము నోటీసు

ప్రభుత్వమువారిచే పనికిరానివిగా తీర్మానింపబడిన ఈ క్రింది వివరించిన మోటారు బండ్లు 20—3—1967 తేది మ. 3 గంటలకు హార్బర్ రోడ్డు, విశాఖపట్నం—1 యందున్న ఈ క్రింది సంతకగాడారు ఆఫీసునందు. అసిస్టెంట్ డైరెక్టరు ఆఫ్ షిపింగ్ వైజాగ్‌వారిచే బహిరంగ వేలం చేయబడును.

బండి తయారైనకంపెనీ & మోడల్ :	ఫోర్డ్ పికప్ వాన్ 1958 మోడల్	ఫోర్డ్ పికప్ వాన్ 1958 మోడల్ 114" WB
రిజిస్ట్రేషన్ నెం.	APS561	A PV 1637
రిజిస్టరు అయిన తేదీ :	24—9—58	24—9—58
ప్రయాణంచేసిన మైళ్ల దూరం :	62698	75561
ఇంజను నెంబరు :	T. 536 PA 1035	TS36PA1032
చాసీస్ నెంబరు :	L.6DZX02177	6DZX02179
ప్రభుత్వ పాట మొత్తము :	రు. 9,000	రు. 7,000

పాటలో పాల్గొనదలచినవారు అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ షిపింగ్, విశాఖపట్నం వారికి దరఖాస్తుచేసి, వేలం ఆమ్మకం నిరతుల కాపీలను ముందుగానే పొందవచ్చును. మరియు ఈ రెండు బండ్లలోనికదానిని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫీసుకాంపౌండువందును, రెండవ దానిని డైక్స్ టాంక్స్ షిప్ యార్డు, విశాఖపట్నం 2 నందును, పనిదినములన్నింటిలో తనిఖీ చేసుకొనవచ్చును.

(సం.) ఎల్. వ్యాసరావు,

అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ షిపింగ్, విశాఖపట్నం

కేంద్రంలో కొన్ని కొత్త శాఖలు ఏర్పడే సూచన

ప్రస్తుత మంత్రిత్వ శాఖలలో కూడా మార్పులు జరిగే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 12 :

కేంద్ర మంత్రిత్వ శాఖలలో భాగంగా కొన్ని కొత్త శాఖలు, ఏర్పాటు చేయదలచారని ఇప్పుడు తయారైన తాత్కాలిక పథకం తెల్పుతోంది.

ప్రధాన మంత్రి స్వీకరించాలనుకుంటున్న మూడు కొత్త శాఖలు ఇవి: దేశ భద్రత, సైన్స్ టెక్నాలజీ.

ఆర్థిక శాఖను రెండుగా విభజించాలని సంకల్పించారు. బ్యాంకింగ్, భీమా, ప్రణాళికలు మరియు ఆర్థిక వ్యవహారాలకు ఒక శాఖ, రెవెన్యూ, ఖర్చు విషయాలకు సంబంధించి మరొక శాఖ ఏర్పడుతాయి.

కంపెనీల విభాగాన్ని తిరిగి వాణిజ్య శాఖకు అప్పగించవచ్చు.

వాణిజ్యం, పరిశ్రమలు ఒకే మంత్రిత్వం క్రిందట ఉంచటం జరుగుతుంది.

రైల్వేలు రవాణా, కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖలో భాగం అవుతాయి. పౌర విమానయాన శాఖ, పౌకా విషయాల శాఖ కూడా ఈ మంత్రిత్వం క్రిందకే వస్తాయి.

ఆహారం, వ్యవసాయం, నీటి పారుదల శాఖలను ఒకే మంత్రిత్వం క్రిందకు తీసుకురావాలని సంకల్పించారు.

పెట్రోలియం విషయాల మంత్రిత్వ శాఖలో, గనులు, అణుశక్తి, విద్యుచ్ఛక్తి వంటి శాఖలు చేరుతాయి.

దేశీయాంగ శాఖ, విదేశీ వ్యవహారాలు, విద్య, రేడియో, సమాచార శాఖలు ఇప్పటి మాదిరిగానే ఉంటాయి.

"ప్రభుత్వ యంత్రాంగా"న్ని గూర్చి పరిపాలనా సంస్కరణల సంఘం తాలూకు పరిశీలక బృందం చేసిన సిఫార్సులు ఆధారంగా ఈ ప్రతిపాదనలు రూపొందించబడ్డాయి.

ఈ మార్పులవల్ల, ఇప్పుడున్న 25 మంత్రిత్వ శాఖలు, 18 కి తగ్గుతాయి.

—:o:—

ముఖ్యమంత్రుల సమావేశం
పార్లమెంటు తొలి సమావేశం పిదప ఏర్పాటు
ఇందిర వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 12—వచ్చే పార్లమెంటు సమావేశం ముగిసిన పిదప వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరుగగలదని, శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

పార్లమెంటు సమావేశం ఏప్రిల్ 7 వ తేదీవరకు జరుగుతుందని నిర్ణయమైంది.

సమావేశం గురించి ముఖ్యమంత్రులకు తాము ఈవరకే లేఖలు వ్రాశామని, అలాగే తేదీ ఏదీ నిర్ణయం కాలేదనీ ఆమె తెలిపారు. కొత్త మంత్రివర్గం పేర్కు విషయాలు ముందుగా పరిశీలించవలసి వున్నదన్నారు.

ఆహారం, ధరలు, ఆర్థిక పరిస్థితి కాక రాష్ట్రాలలో కేంద్రం సంబంధాలపై కూడా ముఖ్య మంత్రుల సమావేశంలో చర్చ కరుగగలదని ఆమె వెల్లడించారు.

ఆ ఆహార సమస్య త్వరగా పరిష్కరించవలసే వున్నదని, ధరల సమస్య కూడా దానికి సన్నిహితంగా వున్నదని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. ఆమె ప్రభుత్వం వెంటనే పరిశీలించవలసి వున్న సమస్యలను గురించి ప్రశ్నించగా, రాష్ట్రాలతో కేంద్రం సంబంధాల సమస్య, ముఖ్యంగా కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలతో సంబంధాల సమస్య ఒకటే ఉన్నదని శ్రీమతి గాంధి చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న, కాంగ్రెస్ ప్రభుత్వాలున్న రాష్ట్రాలతో కేంద్రం సంబంధాలు 'సహేతరమే' వుండాలనని భావిస్తున్నారా అని అడగ్గా, 'ఆ మంత్రి వర్గాలకు ముందు కొంత స్థాయి చేకూర్చుకోవాలి. ఆ తర్వాత వారితో ఈ విషయం మాట్లాడటం బావుంటుందని' తాము భావిస్తున్నామని ఆమె చెప్పారు.

కాంగ్రెస్‌కు సంఖ్యాబలం వున్న ఎగువ సభను రద్దు చేయాలన్న కోరుతున్న కొన్ని రాష్ట్రాల పట్ల కేంద్రం వైఖరి ఏమిటని అడగ్గా, కేంద్రానికీ రాష్ట్రాలకు సంబంధించిన విషయాలను ముఖ్యమంత్రులతో చర్చించాలని వున్నదని ఆమె జవాబిచ్చారు.

నాలుగవ పథకానికి ఏమవుతుందని, లేకదాని బదులు వచ్చే ఏడాది వార్షిక ప్రణాళిక మాత్రమే ఉండగలదా అని ప్రశ్నించగా, ఇది కూడా చర్చించవలసి వున్నదని, ఎన్నో కొత్త సమస్యలు ఉత్పన్నమైనవని, ఇక్కడ కూడా రాష్ట్రాలతో కేంద్రం సంబంధం వస్తుంది ఉన్నదని, శ్రీమతి ఇందిర అన్నారు.

'మరచితులైన కొందరు వ్యక్తులు' అంతర్జాతీయం కావటంవల్ల, కొన్ని మాసాల క్రితం ప్రకటించిన వ్యవసాయక విధానానికి భారత ప్రభుత్వం కట్టుబడి వుంటుందో లేదో అని అమెరికన్ పార్లమెంటు సభ్యులలో వున్న 'అపోహలను' అమెరికా విలేఖరి ఒకరు తప్పదృష్టికి తేగా, తాము విధానాలకు సంబంధించిన విషయాలపై విజ్ఞానికి మాట్లాడుతామని, మంత్రివర్గం ఈ విషయాలు చర్చించవలసి వున్నదనీ ఆమె తెలిపారు. ఉత్పత్తిని పెంచి, పంటిని మెరుగుపర్చటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

—:o:—

మల్లిపూడి వీరాస్వామి మృతి
పళ్లంరాజుగారి పుత్రుడు

కాకినాడ, మార్చి 12 : కీర్తిశేషులు పళ్లంరాజుగారి పుత్రుడు వీరాస్వామి నేటి తెల్లవారుజామున సీలేరులో మరణించారు. మెదడులో రక్తనాళం తెగి కలుగిన మృతిపొందారు.

శ్రీ వీరాస్వామి కాకినాడలో డిప్యూటీ రవాణా కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఈయన వయస్సు 43 సంవత్సరాలు. ఈ దంపతులకు తల్లి సోదరుడు, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ఈయన శవాన్ని సీలేరు నుంచి నేటి సాయంకాలం ఇక్కడికి తీసుకు వస్తారు.

ప్రపంచసుహృద్భావ వారోత్సవం
రోటరీక్లబ్ ఆధ్వర్యాన సమూహ ప్రపంచ మహాసభ నిర్వహణ

విజయవాడ, మార్చి 6 : ప్రపంచ సుహృద్భావ వారోత్సవంలో భాగంగా ఈ రోజు సాయంత్రం ఇక్కడ విజయవాడ వైద్య సంఘ భవనములో ఒక సమూహ ప్రపంచ మహాసభ జరిగింది. స్వీట్జర్లాండుదేశ ప్రతినిధిగా శ్రీ నాగభూషణరావు అధ్యక్ష స్థానం అలంకరించి "నేటి ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గించి శాంతి శాంతి స్థాపించేందుకు అన్ని దేశాలు ఈ సంవత్సరం తమ రక్షణ బడ్జెటును మూడవశాతి తగినంత ఆహారం, అవసరమైన ఉద్యోగావకాశాలు కల్పించే అంతర్జాతీయ ప్రాజెక్టులకోసం వినియోగించాలి" అనే తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఆ తీర్మానంమీద జరిగిన చర్చలో భారత దేశం తరపున శ్రీ టి.వి.ఎస్. మణి, అమెరికా ప్రతినిధిగా శ్రీ ఎం. సత్యనారాయణ, రష్యా ప్రతినిధిగా శ్రీ సి.వి.ఎస్. రామకృష్ణ, చైనా ప్రతినిధిగా శ్రీ రమా, పాకిస్తాన్ ప్రతినిధిగా శ్రీ ఎం. రామకృష్ణ, ఇంగ్లండు ప్రతినిధిగా శ్రీ పి.ఎస్.షాన్‌బాగ్, ఫ్రాన్స్ ప్రతినిధిగా శ్రీ పి. ఎస్. సుందరరావు, సిలోన్ ప్రతినిధిగా శ్రీ ఎస్.వి. సుబ్బారావు, ఆస్ట్రేలియా ప్రతినిధిగా శ్రీ గురుస్వామి, ఇజ్రయేల్ ప్రతినిధిగా శ్రీ ఆర్.వి. రాఘవరావు, కెనడా ప్రతినిధిగా శ్రీ రోజర్ సి. కాన్, న్యూజిలాండ్ ప్రతినిధిగా ప్రూజెస్ట్ పాల్గొన్నారు.

శ్రీ కావురాజు వందనసమర్పణచేశారు.

—:o:—

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు
కార్మికసంఘం మెమొరాండం

దక్షిణ మధ్యరైల్వే కార్మికసంఘం తరపున జనరల్ మేనేజరు శ్రీ డి. ఎన్. చోప్రాకు ఒక మెమొరాండం సమర్పించబడింది.

కార్మికసంఘ ఉపకార్యదర్శి శ్రీ ఎ. సత్యనారాయణ, మరికొందరు ప్రతినిధులు శ్రీ చోప్రాను కలుసుకొని తమ కోరికల పత్రాన్ని సమర్పించారు.

వారు సమర్పించిన పత్రంలో యీ క్రింది అంశాలు వున్నాయి:

1) ఇంజన్‌పడ్డ పనిచేసే సిబ్బంది విషయంలో దక్షిణరైల్వే మండలం సంప్రదాయం ప్రకారం యిప్పుడు యిక్కడ విజయవాడ డివిజన్ అమల్లోవున్న సంఖ్య, దక్షిణమధ్య రైల్వేమండలంలోని యితర డివిజన్లకన్నా చాలా తక్కువ. అందువల్ల పనివారు ఎక్కువ పనిచేయాల్సి రావటమేకాక, పని సామర్థ్యం, పాటవం, స్థాయి కూడా పడిపోతోంది. అందువల్ల జనరల్ మేనేజరు యీ వ్యత్యాసాన్ని తొలగించి, దక్షిణరైల్వే మండల లోని సికింద్రాబాదుమంటి డివిజన్లలో అమలులోవున్న పద్ధతే విజయవాడ డివిజన్‌లో కూడా అమలులో పెట్టాలి.

2) రైల్వేబోర్డు ఆదేశానుసారం యీ డివిజన్‌లోని మెకానికల్‌శాఖనుండి సికింద్రాబాదులోని ప్రధాన కార్యాలయానికి, నిర్ణయించిన పూర్తి సిబ్బందికోటా వినియోగింపబడలేదు. 5.2 శాతం మాత్రమే తీసుకోబడ్డారు. అందువల్ల యీ ఆదేశమునుండి సికింద్రాబాదులోని ప్రధాన కార్యాలయానికి రావలసిన కువ్వవారిని నిర్ణయించబడిన కోటామేరకుతీసుకోవలసిందిగా కోరారు.

3. ఆపరేటింగ్ సిబ్బందిని మూకుమ్మడిగా తక్కువస్థాయికి మార్చి, యితరపోస్టులకు బదిలీ చేస్తున్నారు. కాబట్టి జనరల్ మేనేజరు పీటన్నింటిని చక్కదిద్దాలి.

దక్షిణరైల్వే, దక్షిణమధ్యరైల్వే మండలాలలో నిర్ణయించబడిన గౌరవవేతనంలో తేడాలు వున్నాయి. జీతభత్యాల బకాయిలు తయారుచేసే పద్ధతిలో వ్యత్యాసం వుంది. అందువల్ల నెలకు ఒక్కొక్కదానికి 2వర పైనలు శాంక్షన్ చేయవలసిందిగా జనరల్ మేనేజరును కోరారు.

—:o:—

అసెంబ్లీ సభ్యత్వానికి శ్రీ తెన్నేటి రాజీనామా : గెజెట్‌లో ప్రచురణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజీనామా గురించి మార్చి 8వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రకటించారు.

మార్చి 2వ తేదీ లగాయితు రాజీనామా అమలులోకి వచ్చినట్టు లెక్క.

67 ఎన్నికలలో లోక్‌సభకు, అసెంబ్లీకి కూడా ఎన్నికయిన శ్రీ విశ్వనాథం, లోక్‌సభ సభ్యత్వమును అట్టిపెట్టుకున్నారు. శ్రీ విశ్వనాథం రాజీనామావలన ఏర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు విశాఖపట్నం అసెంబ్లీ నియోజక వర్గంలో కాలక్రమేణా ఉప ఎన్నిక జరుగుతుంది.

—:o:—

హెచ్. ఎస్. సి. మల్టీపర్పస్ పరీక్షలు
ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 :

తెలంగాణా ప్రాంతంలో హెచ్.ఎస్.సి., ఇంటర్ సెకెండరీ మల్టీపర్పస్ పబ్లిక్ పరీక్షలు 67 ఏప్రిల్ 3వ తేదీనుంచి ఆరంభం అగును. మల్టీపర్పస్ పరీక్షలకు సంబంధించిన ప్రాక్టికల్సు ఏప్రిల్ 17 నుంచి మొదలవుతవి.

మార్కులకు సంబంధించి 15 రోజుల తర్వాత ఫలితాలు ప్రకటించబడుతుంది.

జాతీయ లక్ష్యాల సాధనలో ప్రతిపక్షాల సహకారం

నూతన ప్రభుత్వం అర్థించగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12 :

కొత్త ప్రభుత్వం జాతీయ లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రతిపక్షాల నుంచి గరిష్ఠ సహకారాన్ని వాంఛిస్తుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

లోక్‌సభలో బలపడిన ప్రతిపక్షాల పట్ల ప్రభుత్వం వైఖరి ఏమిటని పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రశ్నించగా శ్రీమతి గాంధి ఇలా అన్నారు : "సత్య పయనంత పరకు ప్రతిపక్షాల సహకారం కోసం ప్రయత్నించి, పొందినప్పుడే ప్రజాస్వామ్యం పనిచేయగలదు. విధానాలు, సిద్ధాంతాలపై ప్రతిపక్షాలలోనే చీలికలు వస్తే, దాని సహకారం పొందడం కష్టం. అయితే ప్రతిపక్షాల నుంచి గరిష్ఠ సహకారాన్ని పొందడానికి మనం సదా ప్రయత్నించి గెలవని నేను భావిస్తున్నాను"

సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయాలకు కారణాలపై ప్రశ్నలకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ వివిధ ప్రాంతాలలో వివిధ కారణాలు కలవని, వీటిలో ధరల పెరుగుదల ఒకటని అన్నారు.

విధానాల అమలులో లోపాలను సరిదిద్దుతామని, ప్రభుత్వం సరళంగా సమర్థంగా, పటిష్ఠంగా నిర్వహింపబడేందుకు ప్రయత్నించాలన్న వాంఛను గురించి కూడా తాను చెబుతూ పదవిని అమె అన్నారు.

ఎన్నికలలోపోటిమికిపోర్టీకిలకన్నిటికంగా ఎంతో సంభవించిందని భావించరాదని, కొన్ని సంవత్సరాలుగా మార్పు సంభవిస్తున్నదని, నేడు జరిగిన సంఘటనలు నిన్నటితోను, మొన్నటి సంఘటనలలోను ముడిపడి ఉన్నాయని ఆమె అన్నారు.

విజయవాడలో మెహర్‌బాబా జన్మదినోత్సవం
శ్రీ రిక్ చాప్‌మన్ ప్రశంస

భక్తుడు తానుచిరకాలం ఎలా సాధించేనో కేవలం భగవంతుని అనుగ్రహం ఉంటే తప్ప భగవత్ సాన్నిధ్యం కాని, భగవద్దర్శనం గాని పొందలేడు అని యిక్కడ జరిగిన శ్రీ మెహర్‌బాబా జన్మదినోత్సవ సభలో అమెరికాలోని హార్వర్డు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ శ్రీ రిక్‌చాప్‌మన్ స్పష్టం చేశారు.

ఈ ఉదయం తెల్లవారు జామున 4—5 గంటల మధ్య బ్రాహ్మీ ముహూర్తాన జన్మించిన శ్రీ మెహర్‌బాబా అవతార మూర్తిగా గుర్తించిన భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో యీ జన్మ దినోత్సవం జరుపుకున్నారు.

విజయవాడలో విద్యుచ్ఛక్తి ప్రసారం ఆగిపోయినందువల్ల చంద్రుడు వెడజల్లిన సహజ కాంతులలోనే యీ ఉత్సవం విరాడంబరంగా జరిగింది. భక్తి గీతాలతో భజన కీర్తనలతో, నాదస్వర వాదనలతో హారతి, పాదపూజ జరిగింది.

బాబా 73వ జన్మదినోత్సవం యిక్కడ 73 రోజులపాటు జరుపుకుంటున్నారు. డిసెంబరు 25వ తేది ప్రారంభమయిన యీ ఉత్సవాలు మార్చి 7వ తేదీతో సమాప్తమవుతాయి. ఈ ఉత్సవాలలో అత్యంత ప్రధానమైన జన్మదినోత్సవ కార్యక్రమం యిక్కడ 'మెహర్ అబోడ్'లో (శ్రీమాజేటి రామయ్య పాపారావు గృహం)లో జరిగింది.

పాదపూజ అనంతరం శ్రీ రిక్‌చాప్‌మన్ పతాకావిష్కరణ చేసి ప్రసంగించారు. ఈ విధంగా జరుపుకుంటున్నది శ్రీ మెహర్‌బాబా అనువ్యక్తి యొక్క 73వ జన్మదినోత్సవం కాక అనంతకాలమూర్తి అయిన భగవంతుని జన్మరాహిత్యాన్నే మనం జరుపుకుంటున్నామ అన్నారు.

బంగారు సన్నాయి

ఈ జన్మ దినోత్సవ సందర్భంలో మంగళనాదం చేసిన సన్నాయి బంగారు పూత పూయబడి ఉండటం, ఆ నాదం మృదు మధురంగా ఉండటం గమనించిన శ్రీ రిక్ చాప్‌మన్ "ఈ బంగారు సన్నాయి వంటిదే మన హృదయం. పూపేరి పీలుకో నానికి ఒక్క నివిషం కూడా విరామం లేకుండా నాదం చేసినట్టుగానే మన హృదయం కూడా నిరంతరం భగవన్నామంలో స్పందిస్తుంటూ ఉండాలి. లేక యితే యీ పాడుజీవులు, ఈ పాటలు, భజనలు, యీ జన్మ దినోత్సవం, యింత మంది యిక్కడ చేరటం అంతా వృథా" అన్నారు.

భగవంతుని సేవించటం అంటే తాంబూలం సేవించటం వంటిది అని శ్రీ చాప్‌మన్ వ్యాఖ్యానించారు. "ఒకరు చూడటం కోసంకాదు. మనం భగవంతునిసేవించేది. మనం ఆయన్ని సేవిస్తున్నట్టు ప్రకటించుకోనక్కరలేదు. ఒకరు తాంబూలం సేవించినట్టు ఆయన చెప్పుకోనే అక్కరలేదు. ఆయన నోరు తెరిస్తేనే చాలు. ఆయన తాంబూలం సేవించినట్టు బయట పడుతుంది. అలాగే భక్తుని సేవ తాను చెప్పుకోటం వల్ల కాక, తన జీవితాన్ని బట్టే తెలిసిపోతుంది" అన్నారు.

గోల్కొండ కోట

"ఏడు ప్రాకారాలు కలిగిన గోల్కొండ కోటపలెనే భగవత్రాజ్యం కూడా దుర్భేద్యమైనది" అని నిన్న సాయంకాలం యిక్కడ రైట్ విల్లర్స్ హాలులో జరిగిన సభలో శ్రీ చాప్‌మన్ ప్రకటించారు. "భక్తుడు సత సాధన వల్ల మొదటి మూడు ప్రాకారాల్ని దాటగానే ఆయనకు ఎన్నో శక్తులు లభిస్తాయి. వాటిని చూచి భ్రమసి పోయి వాటిని దుర్వినియోగం చేసుకుంటే ఆయన సాధన మళ్లీ మొదటి కొస్తుంది. అలాగాక, దన్ని పట్టించుకోక పోతే యింకా ఆతడు పురోగమించిపోతాడు. లేక ఆశక్తులను లోక కళ్యాణం కొరకు ఉపయోగించిన ముందుకు పోగలడు. ఆరవ ప్రాకారం దాటి ఏడవ ప్రాకారం సమీపించగానే ఆయనకు ఎక్కడలేని భగవదనుభవం స్వరూపమే కనిపిస్తుంది. కాని తాను ధర్శించే స్వరూపానికి తనకు ఒక పెద్ద అగాధం కనిపిస్తుంది.

ఈ ఒక్క విడివి, ఆ ఒక్క తేడాకో అనేక అగాధంలో పడిపోతామేమో అని భయపడతాడు. అప్పుడిక తాను సృష్టికర్తగా అధారపడక భగవంతుని కోసం ఒక పెద్ద ఆక్రందన చేస్తాడు. ఆ అర్తనారం పీత భగవంతుడే వచ్చి ఆ భక్తుని తన ఒడిలో చేర్చుకొని తీసుకొని పోతాడు" అని శ్రీ చాప్‌మన్ వివరించారు.

భగవంతుడు స్వయంగా 700 సంవత్సరాలకు కాని, 1400 సంవత్సరాలకు కాని యీ భూమి మీద అవతరించి తనతో రావ దానికి సిద్ధంగా ఉన్న భక్తులను తనతో పాటు తీసుకొని పోతాడు. అందువల్ల యిప్పుడు యీ అవతార్‌మూర్తిని శ్రీ మెహర్ బాబాను అనుసరించ గానికి మనం సిద్ధం కాక పోతే యీ అమూల్య అవకాశాన్ని జార విడుచుకున్న వారమవుతామని హెచ్చరించారు. మళ్లీ మరో 700 సంవత్సరాలో, 1400 సంవత్సరాలో తమను తాము చేయాల్సి వస్తుందని కూడా హెచ్చరించారు.

శ్రీ రిక్‌చాప్‌మన్ ప్రభుత్వ కళాశాలలోను యింకా కొన్ని విద్యార్థుల సమావేశాలలోను ప్రసంగించారు.

రైట్ విల్లర్స్ హాలులో జరిగిన సభలో శ్రీ మాజేటి రామయ్య పాపారావు స్వాగతం పలికారు. శ్రీ చిలకా సర్వారావు స్వాగతోపన్యాసం చేశారు. శ్రీ పాటిబండ్ల సుందరరావు అధ్యక్షత వహించారు. శ్రీ చాప్‌మన్ ఇంగ్లీషులో చేసిన ప్రసంగాన్ని శ్రీ ఎ. లక్ష్మీనారాయణ తెనుగులో తర్జుమా చేశారు.

ఈ జన్మ దినోత్సవ సందర్భంలో యీ సాయంత్రం మెహర్ అబోడ్ నుండి బాబా చిత్ర పటంతో పెద్ద వూరేగింపు జరిగింది. శ్రీయుతులు పద్మిపులను వెంకటసుబ్బారావు, కాకరపర్తి భావన్నారాయణ, మాజేటి రామయ్య పాపారావు భోజన విందులు చేశారు. శ్రీ కూనలంచ పూర్ణచంద్రరావు తేనేటి విందు చేశారు.

మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలపై కాంగ్రెస్ భూస్వాముల దౌర్జన్యం
ప్రదేశ్ కమిటి ఆరోపణ

విజయవాడ, మార్చి 7 : ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాలలో ఎన్నికల సమయంలోను తరువాతకూడా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కార్యకర్తలపై కాంగ్రెస్ భూస్వాములు హత్యలు, దోపిళ్లు, గృహదహనాలు మున్నగు దవర్జన్యకాండ నిర్వహించారని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కమిటీ తీర్మానం చేసింది.

ఈ దవర్జన్యకాండను నిర్వహించినవారిపై తగు శిక్షణ చర్యలు తీసుకోవాలని, వారిని నిరాయుధులను చేయాలనికూడా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. పార్టీ కార్యకర్తలపై బనాయించిన కేసులన్నింటిని ఎత్తివేయాలని కూడా ఆ తీర్మానంలో కోరారు.

ఈ దవర్జన్యాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉద్యమం నిర్వహించాలని పార్టీ సభ్యులకు పిలుపు ఇచ్చింది.

శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య ఈ రోజే తిరువనంతపురంనుండి వచ్చి చర్చలలో పాల్గొన్నారు. మరో పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీ మాకినేని బసవపున్నయ్యకూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్నికల అనంతరం ప్రజా ప్రతినిధులు
శ్రీ గోరా వివరణ

ఎన్నికలతరువాత గెలిచిన అభ్యర్థులు పార్టీ ప్రతినిధులుగా కాక ప్రజాప్రతినిధులుగా వ్యవహరించేట్లు చేయవలసిన బాధ్యత ప్రజలమీద నేటిది అని నిన్న సాయంకాలం యిక్కడ అప్పారి పార్కులో జరిగిన బహిరంగసభలో పార్టీరహిత ప్రజాస్వామ్యవాది శ్రీ గోపరాజు రామచంద్రరావు (గోరా) పెర్కొనారు.

పార్టీరహిత ప్రజాస్వామ్య ప్రచారమంతా పక్కన పెట్టి ఎన్నికలు చేయబడిన యీ సభలో శ్రీ గోపరాజురామచంద్రరావు ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యములో ప్రజలు అధికారులు. మంత్రులు, శాసనసభ్యులు తమ సేవకులు అని గుర్తుంచుకోవాలని ఉద్బోధించారు. దీనిని నిర్వహించటంలో ప్రజలు ఎంత చైతన్య వంతులవుతారో అంతమేరకే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఎం జి. ఆర్. డిశ్చార్జి

మద్రాసు, మార్చి 11: తుపాకీతూటా దెబ్బలకు రెండుమాసాలుగా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న ప్రఖ్యాత తమిళ నటుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను నిన్న ఆసుపత్రినుంచి డిశ్చార్జి చేశారు. ఆయన మద్రాసులో రాజీపురం గార్డెన్స్‌లో గల తమ నివాసానికి వచ్చివేశారు.

---

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు : ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7;] ఆంగ్లంలో వార్తలు ఉ॥8 మ॥ 1-30: సా॥ 6: రా॥ 8.

మంగళవారం, మార్చ

ప్రధాని పన్నగించిన బాధ్యతల నిర్వహణ

మొరార్జీ భరోసా : ద్వంద్వాధికారానికి తావు లేదని విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11 :

ప్రధాని మంత్రి తనకు ఏ బాధ్యత అప్పగిస్తే దానిని తాయి శక్తులా నెరవేర్చడానికి తాను ప్రయత్నించగలనని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడి ప్రకటించారు.

శ్రీ దేశాయ్ పత్రికావిలేఖరులగోష్ఠిలో మాట్లాడుతూ, నూతన ప్రభుత్వంలో ఉప ప్రధానిగా తన పాత్రను గురించి చర్చించడానికి విరాళరించారు.

ఉపప్రధానిగా నీ విధులు నిర్వర్తించవలసిం దిగా కోరగా, శ్రీ దేశాయ్ ఇలా అన్నారు : "ఉపప్రధాని ఎప్పుడూ ఉపప్రధానే. ఉప ప్రధాని ప్రభుమంత్రికంటే పైవారిగా భావించబడాడు. ప్రధానమంత్రి వారికి విధులు అప్పగిస్తే వాటిని చేస్తాను"

ఉపప్రధాని నియామకంవల్ల ద్వంద్వాధి కారానికి తావులేదని ప్రధానమంత్రి చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించవలసినదిగా కోరగా, ఆయన అభిప్రాయంలో శ్రీ మొరార్జీ వీక్షించిం చారు. "ద్వంద్వాధికారం ఎలా ఉంటుంది ? అధికారం ఒక్కరికే అలవు ఉంటుంది.అయితే దానిని ద్వంద్వం చేయడంవల్ల ఆసక్తి కలిగిన వారు కొందరున్నారు. విచ్ఛిన్నకర శక్తులు కొన్ని కలవు. కాని నేను వారికి లొంగిపడలచుకోలేను" అన్నారాయన.

మీరు కాంగ్రెసుపార్టీ ఉప నాయకుడుగా పనానాయకునిగాకూడా ఉంటారా ? అని ప్రశ్నించగా, ఉపప్రధానిగా నియమింపబడి నందున తాను తన పదవులకు నియమింపబడవని, పార్టీ నాయకురాలిగా ప్రధానమంత్రి తనను విధులలో నేటినమునా నిర్వహించవలసినదిగా కోరితే అది వేరే విషయమని ఆయన అన్నారు.

నాయకత్వం సమస్యపై నేడు బయటం కుదిరినందున "నాస్తవమైన ఏకాభిప్రాయం సాధింపబడిందా ?" అని ప్రశ్నించగా, "తాను అలాగే అనుకుంటున్నాను" శ్రీ మొరార్జీ సమాధానమిచ్చారు. "మీరు అంగీకరించక పోతే, మీ ఇష్టం వచ్చినట్లు ఆలోచించుకోవచ్చు" ఆయన అన్నారు.

"కొత్త పదవిని విజయంగా మీరు భావిస్తున్నారా ?" అని ప్రశ్నించగా "విజయం దృష్టిలో తాను ఆలోచించలేదని" బదులు చెప్పారు.

"నాయకత్వానికి మీరు ఉత్తమ అభ్యర్థిగా నిన్ను చెప్పకపోవడం ? ఇప్పుడు తాజా పరిణామా లపై నీ వైనా వ్యాఖ్యానిస్తారా?" అని ప్రశ్నిం చగా, శ్రీ దేశాయ్ బదులు చెబుతూ, "అది అంతా అలుసోలుంది. నిన్న నిన్నటే. ఉప ప్రధాని, ప్రధానికంటే ఉత్తమముగా భావించు కొనబడాలు" అని చమత్కారంగా అన్నారు.

(ప్రశ్న : ఏకగ్రీవ ఎన్నిక సాధించినందుకు మీరు ఎవరిని అభినందిస్తారు.

సమాధానం : ఇందుకు సంబంధించినవారం దరని.

(ప్రశ్న : కాంగ్రెసు అధ్యక్షుడు నిర్వహించిన పాత్రపై మీ అభిప్రాయం ఏమిటి ?

సమాధానం : సంచి పాత్ర. అధ్యక్షునిగా ఆయన చేయవలసినది.

(ప్రశ్న : లోగడ పార్టీ నాయకుని ఎన్నిక సందర్భంలో మీరు కాంగ్రెసు అధ్యక్షుని పాత్రను నిర్వర్తించలేదా ?

సమాధానం : నేను ఆ విధంగా అధ్యక్షుని నిర్వర్తించలేదు. ఒక చర్యపట్ల మాత్రమే నిర్వర్తించేను.

(ప్రశ్న : కామరాజు పథకంగ్రీంద మీరు పనిచేసినంచి పైకి రాగలిగా నెలకొన పరిశీలిస్తే, కాంగ్రెసు సంస్థకు మీరు సేవచేయగలిగారా ? ఈ విషయాన్నిగురించి మీరు కలలు కంటున్నారా?

సమాధానం : నేను నా గురించి మాత్రం ఆలోచిస్తాను. నేను లోగడ సంవత్సరాల కంటె ఉత్తమంగా సేవచేయగలిగినట్లు భావిస్తు న్నాను.

(ప్రశ్న : అనుభవంగలవి లక్షు గాకొన్నిరాష్ట్రా లలోని కాంగ్రెసులు (ప్రభుత్వాలలో ఏమైనా చిక్కులు ఏర్పడతాయని మీరు భావిస్తున్నారా?

సమాధానం : (ప్రపంచం చిక్కులు లేకుండా లేదు. చిక్కులను గురించి పూహించే (ప్రశ్న లేదు. చిక్కులు ఏర్పాటులను వాటిని ఎదుర్కొన గలం. చిక్కులు ఏర్పడనప్పుడని ఎందుకు పూహించాలి.

మంగళ (ప్రశ్నకు శ్రీ మొరార్జీ సమాధాన మిస్తూ, కాంగ్రెసు కాంగ్రెసేతర (ప్రభు త్వాలమధ్య సహకారము ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. కాంగ్రెసు, కాంగ్రెసేతర (ప్రభుత్వా లని లేదు. ఎప్పుడూ ఆలోచించకుని, రాష్ట్రాం గం పనిమీలలకు లోబడి లన్ని (ప్రభుత్వాలకు సహకారము అందజేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

వ్యాపారుల జాతీయంపై వ్యాఖ్య

మీరు ఆర్థిక మంత్రిత్వ శాఖను చేపట్టే పక్షంలో వ్యాపారుల జాతీయకరణ సమస్యను చేపడతారా అని ఒక విలేఖరి (ప్రశ్నించగా తాను విషయాలు తర్వాత పరిశీలించవలసినవని, ప్పు టికి లాను మంచిగానే ఏమీ చెప్పజాలను శ్రీ మొరార్జీ తెలిపారు.

వ్యర్థకారుల భయాందోళనలను మీరు తొల గిస్తారా అని మరొక విలేఖరి (ప్రశ్నించగా "అసలు వ్యర్థకారులు ఆందోళన పెందడానికి వేమి లేకాను ? వ్యర్థనియంత్రణ చా తర్యలు. అది (ప్రభుత్వ రహస్యం" అని శ్రీ మొరార్జీ సమాధానమిచ్చారు.

(ప్రశ్న : నిత్యవ్యాపారులు రాజకీయాలలో పాత్ర వహించుటంలో మీరు నిరోధిస్తారా ?

మొరార్జీ : (ప్రభుత్వము ఏ చర్యనైనా తీసుకోకపోతే వారు ఇలాగే అడుగుతారు.

(ప్రశ్న : నిత్యవ్యాపారులకు రాజకీయాలలో పాత్ర వహించుటంలో మీరు నిరోధిస్తారా ?

మొరార్జీ : (ప్రభుత్వము ఏ చర్యనైనా తీసుకోవడానికి ముందు అటువంటివారెవరో తెలుసుకోవలసి ఉంటుంది. ఈ విషయంలో పత్రికలు ఎంత హెచ్చు సమాచారం మనకు అందజేస్తే వారికి మనం అంత కృతజ్ఞులం.

"మీరు అర్థికశాస్త్ర నిపుణులవారున్న వారిలు ఎన్నికలకి స్టాక్ మార్కెట్లో పంచ లపం (పారంభమైన విషయాన్నిబట్టి ఎవరి ఖరీ మొరార్జీ దృష్టికి లేనుకురాగా, "మేము స్పెక్యులేటర్లలో చేరలేదు కాని స్పెక్యులేషన్‌లో చేరేవు"అని ఆయన సమాధానమిచ్చారు.

"సద్యస్సు నిషేధంపడరేపుపై ఖరిని బుజువు చేసుకోవడానికి నిన్నుకూడా (తాగమంటారా ఏమిటి ?" అని (శ్రీ మొరార్జీ ఒక విలేఖరి (ప్రశ్నకు సమాధానమిస్తూ చలోక్తి విసిరారు.

తనది మొండి వైఖరికాదని, సడలింపు వైఖరి సద్యస్సు నిషేధానికికూడా వర్తి స్తుందా అని (ప్రశ్నించారు.

(శ్రీ మొరార్జీ చటుక్కున ఇలా సమా ధానం చెప్పారు :

"సద్యస్సు నిషేధం సమస్యపై (ప్రజాభి (ప్రాయానికి కట్టుబడి ఉంటాను నేను ఇది వరలో చెప్పాను. ఇంకా ఎక్కువగా పడలింపు కావాలి ? నన్ను కూడా (తాగమంటారా మీరు ?"

(ప్రశ్న : కొత్త (ప్రభుత్వం (ప్రభుత్వం ఏ సమస్యను చేపట్టాలని మీరు భావిస్తు న్నారు ?

మొరార్జీ : "కొత్త (ప్రభుత్వమే ఆ విష యాన్ని పరిశీలించవలసి ఉంటుంది".

పార్టీ నాయకత్వ పోటీనుంచి విరమించు దానికి కారణా లేమిటని (ప్రశ్నించగా, "దేశ (శేయస్సు, పార్టీ శేయస్సులే కారణము"ని (శ్రీ దేశాయ్ చెప్పారు.

ఉపసంహరణకు లుదొక్కటే కారణమా అని అడుగగా అదొక్కటే కారణమని ఆయన అన్నారు.

ఇందిరాగాంధీ – కామరాజ్

కామరాజ్ హర్షం

న్యూఢిల్లీ, మార్చి 11 : కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి పోటీ విరాంచి బడినందుకు తాను ఎంతో సంతోషిస్తున్నానని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ అన్నారు.

శ్రీ కామరాజ్ నేటి సాయంత్రం ఇక్కడ పత్రికావారితో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

ఏకగ్రీవ ఎన్నికను సాధించడంలో శ్రీ కామ రాజ్ విజయాన్ని సాధించినందుకు పలువురు కాంగ్రెసు నాయకులు ఆయనను అభినం దించారు.

శ్రీ నిజాలింగప్ప అనంతరము ఒకసారి, శ్రీ కాన్రాడ్ అనంతరము మరొకసారి, ఇప్పుడు మూడోసారి కేంద్ర నాయకత్వానికి ఏకగ్రీవ ఎన్నిక జరగేందుకు కృషిచేశారుకద, ఈ మూడింటిలోపల ఏ సందర్భంలో మీరు ఎక్కువ గా చిక్కులు ఎదుర్కొన్నారు అని ఒక విలేఖరి (ప్రశ్నించారు.

శ్రీ కామరాజ్ నవ్వి, "తీర్పు చెప్పవలసింది మీరే" అని సమాధానమిచ్చారు.

(ప్రశ్న : కేంద్ర మంత్రివర్గ నిర్మాణ విష యం ఏమిటి ?

శ్రీ కామరాజ్ : ఆ విషయాన్ని (ప్రధాన మంత్రి చూచుకుంటారు.

(ప్రశ్న : కొంతమంది సభ్యులు, మరికొం దరు జూనియర్ మంత్రులు నేటి ఉదయం మీ వద్దకు వచ్చారు. కేంద్ర నాయకత్వానికి రాజీనామాలను మీ (పతిపాదనను వారు వ్యతి రేకించారా ?

శ్రీ కామరాజ్ : పార్లమెంటు సభ్యులు రెండు రకాలుగానువారు మీకు వివరించారు. వారిలో కొందరు రాజీ (పతిపాదనను బలపరచారు.

(ప్రశ్న : అయితే వారు వ్యతిరేకించినది ఏమిటి ?

శ్రీ కామరాజ్ : ఈ (ప్రశ్న వారినే అడగండి.

(ప్రశ్న : నన్నెవ్వ (ప్రతిపాదనను సభ్యులు ఎందుకు వ్యతిరేకించారు ?

కామరాజ్ : నేనే అర్థం చేసుకోలేకపోతు న్నాను.

(ప్రశ్న : పార్టీని రెండుగా చీలిపోకుండా చేయడానికి మీ కార్యక్రమం ఏమిటి ?

కామరాజ్ : "నేను చూడండి"

పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే టట్టు చేసినందుకుగాను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుపు కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి (పదవివిరమణ చేయనున్నారు). శ్రీ రఘునందన్‌సింగ్ అభినందించారు.

"కాంగ్రెసుపార్టీ కేంద్రంలో ఒక మార్గం చూపింది. రాష్ట్రాలలో కూడా ఈ ఆదర్శం అనుసరించబడుతుందని నేను ఆశిస్తున్నాను. స్వయంగా కార్యకర్త అయిన శ్రీ కామరాజ్ నాయకత్వంలో కాంగ్రెసుపార్టీ పునరుజ్జీవం పొందగలదు" అని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ మొరార్జీదేశాయ్ మధ్య రాజీ సిండికేట్‌కు విజయమని, వీరు ఇప్పుడు తెరవెనక వర్గాలు బిగబట్టేస్థితిలో కలరని వారుపక్ష (ప్రతిపక్షవర్గాలు భావిస్తున్నవి.

కేంద్రంలోని కొత్తమంత్రివర్గం అధికార పక్షంలోని సభ్యులు, మితవాదపక్షాల మిశ్రమమని ఈవర్గాలవారు భావిస్తున్నారు.

అయితే కాంగ్రెసువాదులు మాత్రం తీని వర్గ కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో బలమైన వెనకొగలలన్న సంతృప్తి వ్యక్తం చేశారు.

జనసంఘం నాయకులు మాత్రం ఆవిధంగా చెప్పడానికి వ్యతిరేకిస్తున్నా, కాలక్రమేణా (ప్రభుత్వ వ్యవహారాలలో మొరార్జీ దేశాయ్ (ప్రముఖపాత్ర నిర్వహించవచ్చునన్న విషయాన్ని అంగీకరిస్తున్నారు.

అయితే రాజకీయ పండితులంతా, శ్రీ మొరార్జీదేశాయ్ (ప్రభుత్వంలో చేరడం, కామరాజుపథకం తెరలిస్తుడమేనని భావిస్తు న్నారు.

విధి నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11 : కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నాయకుల్నానికి పోటీ చేయాలనుకొనడానికి కారణం ఏమిటని (శ్రీ మొరార్జీ దేశాయ్‌ని విన్న పించగా (పతినిధులు (ప్రశ్నించగా, "విధి నిర్ణయం" అని ఆయన జవాబిచ్చారు.

నేడు సమావేశం కూడుకొనడానికి కారణం ఏమిటని (శ్రీ మొరార్జీని పత్రి కలవారు అడుగగా, ఆయన సరళ "విధి నిర్ణయం" అనే జవాబిచ్చారు.

పరిపాలనా సంస్కరణల సంఘం

అధ్యక్షపదవి విరమణ : మొరార్జీ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11 : పరిపాలనా సంస్క రణల కమిటీ అధ్యక్ష పదవిని తాను విడిచిపెట్ట మన్నానని శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడ వెల్ల డించారు.

(ప్రభుత్వములో చేరమన్ని దృష్ట్యా రెండు పదవులను నిర్వహించి తాను వ్యాయం కలుగ జేయలేనని, కొత్త అధ్యక్షుని నియమించే బాధ్యత (ప్రధానమంత్రిదేనని ఆయన అన్నారు.

ఇందిరాగాంధి పేరు మొరార్జీచేప్రతిపాదన

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11 : కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకత్వానికి శ్రీమతి గాంధి పేరును శ్రీ మొరార్జీదేశాయ్ (ప్రతి పాదించాలని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేటి సమావేశంలో నిర్ణయించింది.

రేపు ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి పేరును శ్రీ అస్జీవన్‌రామ్ బలపరుస్తారు. సమావేశానికి శ్రీ కామరాజ్ అధ్యక్షత వహిస్తారు.

యు. పి. కాంగ్రెసుకు అవకాశం

ఉత్తరప్రదేశ్, నిన్నటి గెలుపు కాంగ్రెసు పార్టీని అప్పగించిన పక్షమలో కాంగ్రెసుపార్టీమంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే స్థితిలో కలదని అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.

14వ తేదీ నాటికి కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు

కాంగ్రెసు పార్లమెంటరీ నాయకత్వానికి రేపు ఏకగ్రీవ ఎన్నిక జరిగిన అనంతరము (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కేంద్రమంత్రి వర్గ విస్తరణం గురించి సీనియర్‌నాయకులతో సంప్రదింపులు (ప్రారంభించగలరని భావిస్తు న్నారు.

కేంద్ర మంత్రివర్గ విస్తరణం 13వ తేదీ నాటికి లేదా 14 నాటికి పూర్తి కావచ్చు నని కూడా భావిస్తున్నారు.

స్విట్జర్లాండ్‌లో స్టాలిన్ తుమారై

జెన్వా, స్విట్జర్లాండ్, మార్చి 11: స్టాలిన్ కుమార్తె స్వెట్లానా స్విట్జర్లాండ్‌లో శాశ్వ తికంగా పుండడానికి (ప్రభుత్వం అనుమతించి నట్లు స్విస్ న్యాయ, పోలీసు శాఖ మంత్రి (ప్రక టించింది.

అమెరికాకు భారత్ నిరసన

న్యూయార్క్, మార్చి 11: భారతీయ నాయకులను గురించి చిత్రీకరణ కలిగినే అశ్లీల చిత్రాన్ని 18 వారాల పాటు (ప్రద ర్శించి, కొన్ని విశ్వవిద్యాలయాల ఆవరణల్లో రూపొందించినందుకుగాను భారతీయ దౌత్య కార్యాలయం పంపిన నిరసన, న్యూయార్క్ మేయర్ దౌత్య సంఘం పంపినవిజ్ఞప్తులను అమెరికా విదేశాంగశాఖ పరిశీలిస్తున్నదనిపి.టి.ఐ. విలేఖరి వ్రాస్తున్నాడు. "ఇందిరాగాంధి పాపసికపంథా" అన్న శీర్షికతో లోవాల్డ్ టావెల్ అనే వ్యక్తి ఈ చలనచిత్రాన్ని రూపొందించాడు.

ఈ చిత్రం అశ్లీలాలతో కూడుకొన్నదని (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ కామరాజ, ఇతర భారతీయ నాయకులను ఈ చిత్రంలో "రెండు గేటురోపు వికట(ప్రహసనంలో, లైంగిక మోదం"గా చిత్రించారని ఈ చిత్రాన్ని చూసినవారిద్వారా తెలుస్తున్నది. బ్రాడ్వే థియేటర్ క్లబ్‌లో ఈ చిత్రాన్ని (ప్రదర్శించారు.

—o:o—

చైనా పార్లమెంటు సమావేశం

అధ్యతనభావిలో జరిగే సూచన

పెకింగ్, మార్చి 11 : చైనా నేషనల్ పీపుల్స్ కాంగ్రెసు సమావేశం అధ్యతనభావిలో జరుగుతుందని అభిజ్ఞవర్గాలవారు నేడిక్కడ తెలియజేశారు.

చైనా రాజ్యాంగం (పకారం ఈ పార్లమెంటు సంవత్సరానికొకసారి సమావేశమవుతుంది.

చైనా నాయకత్వం అధికారాన్ని (క్రమంగా స్థిరపరచుకుంటున్నదని పార్లమెంటుసమా వేశాన్ని ఏర్పాటు చేయడాన్ని గురించి లోపల (పాలంభమైనట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

చివరి సమావేశం 1964 నుంచి లోపల, 1965 ఆరంభంలోపు జరిగింది. చైనా అధ్యక్షునిపదవి కన్నే పార్లమెంటు సమా వేశంలో ఎన్నిక జరుగుతుంది. (ప్రస్తుతం అధ్యక్షుడుగా వున్న లియూ—షావో అధికారం నుంచి తొలగించిన విషయంలోనికి తెలియనిది.

ఆహార పరిస్థితిపై ముఖ్య మంత్రుల చర్చ

నెలాఖరులో ప్రధానిచే సమావేశం ఏర్పాటు

పాట్నా, మార్చి 11 : దేశంలోని ఆహార పరిస్థితిని పరిశీలించేందుకు, ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఈ నెలాఖరు (ప్రాంతంలో (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేయవచ్చు. ఈ విషయాన్ని బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ(ప్రసాద్‌సిన్హాకు (వాసిన లేఖలో (ప్రధాని సూచించారు.

ఆహారసమస్యపై కాంగ్రెసేతర (ప్రభు త్వాలుగల బీహారు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమిష్టి వైఖరిని అవలంబించవచ్చునని శ్రీ సిన్హా చెప్పారు. (యు. ఎన్. ఐ.)

—o:o—

పంజాబ్‌లో మంత్రివర్గ విస్తరణ

చండీఘర్, మార్చి 11 : పంజాబ్‌లో (పజా జన్యసంఘటన సంతిరవర్గం విస్తరణ విషయంలో కొన్ని చిక్కులు ఏర్పడినట్లు తెలుస్తోంది.

ఈ ఉదయం, తిరిగి మధ్యాహ్నం సమావేశం అయిన ఈ జన్యసంఘటన అధిష్ఠానవర్గం మంత్రివర్గ విస్తరణ గురించి ఏ నిర్ణయా నికీ రాలేదు. అధిష్ఠానవర్గంలో మొత్తం ఏడుగురు సభ్యులు.

పంజాబ్ (ప్రభుత్వంచే ధాన్యాల లోకు వ్యాపారం స్వాధీనం

బస్సుల జాతీయకరణ : శాసన మండలి రద్దు : సమన్వయ కమిటీ సిఫారసులు

చండీగఢ్, మార్చి 11--

ఆహార ధాన్యాల కొనుగోలును (ప్రభుత్వం నిర్వహించాలని, (ప్రయాణీకుల బస్సు సర్వీసులను జాతీయం చేయాలని, శాసన మండలిని రద్దుపరచాలని పంజాబ్ ఐక్యసంఘటన (ప్రతి నిధులతో కూడిన సమన్వయ కమిటీ, రాష్ట్ర (ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

పంజాబ్‌లో ఐక్యసంఘటన (ప్రభుత్వం ఏర్పడింది.

భూమిపన్ను రద్దుపరచాలని, ఆస్తి, ఖర్చు పన్నులను వసూలుచేయాలని, దర్బారాసింగ్ టెబుల్మెంట్ లేని నివేదికను వెంటనే అమలు పరచాలని, టెబుల్మెంట్ లేని పనులను రద్దు చేయాలనికూడా ఈసమన్వయ కమిటీని సిఫారసు చేసింది.

జాతీయ భద్రత, రక్షణ (ప్రయోజనా లకు మినహా రక్షణచట్టం నిబంధనలవల్ల, సిటెంటివ్ డిటెన్షన్ చట్టంవల్ల ఎట్టి (ప్రయోజనాలు లేవని ఈ కమిటీ అభి (ప్రాయ పడింది.

ఇటీవల ఆందోళనల సందర్భంలో (ప్రభు త్వం పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించా లని తీర్మానించింది. ఈ సిఫారసులను రాష్ట్ర మంత్రివర్గం మార్చి 13వ తేదీన జరిగే (ప్రభుత్వ సమావేశములో పరిశీలించగలదని ఐక్య సంఘటన (ప్రతినిధి ఒకరు పత్రికలవారితో చెప్పారు.

నేటి సమావేశానికి శ్రీ ఉత్తమసింగ్‌దుగ్గల్ (అకాలీ—సంత్), శ్రీ కిషన్‌లాల్ (జనసంఘం) అవతార్‌సింగ్‌పుల్‌హెచ్‌రా (మితవాద కమ్యూ నిస్టు), హరికిషన్‌సింగ్‌సూర్జిత్ (అతివాద కమ్యూనిస్టు), డాక్టర్ గురుచరణ్‌సింగ్ (సిద్ధికన్), చరణ్‌దాస్‌పూరీ (ఎస్.ఎస్.పి.) జోగిందర్‌సింగ్‌మాన్ (అకాలీ—తారాసింగ్ గ్రూపు)

—o:o—

ఆహార పరిస్థితిపై ముఖ్య మంత్రుల చర్చ

నెలాఖరులో ప్రధానిచే సమావేశం ఏర్పాటు

పాట్నా, మార్చి 11 : దేశంలోని ఆహార పరిస్థితిని పరిశీలించేందుకు, ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఈ నెలాఖరు (ప్రాంతంలో (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఏర్పాటు చేయవచ్చు. ఈ విషయాన్ని బీహారు ముఖ్యమంత్రి శ్రీ మహామాయ(ప్రసాద్‌సిన్హాకు (వాసిన లేఖలో (ప్రధాని సూచించారు.

ఆహారసమస్యపై కాంగ్రెసేతర (ప్రభు త్వాలుగల బీహారు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమిష్టి వైఖరిని అవలంబించవచ్చునని శ్రీ సిన్హా చెప్పారు. (యు. ఎన్. ఐ.)

—o:o—

పంజాబ్‌లో మంత్రివర్గ విస్తరణ

చండీఘర్, మార్చి 11 : పంజాబ్‌లో (పజా జన్యసంఘటన సంతిరవర్గం విస్తరణ విషయంలో కొన్ని చిక్కులు ఏర్పడినట్లు తెలుస్తోంది.

ఈ ఉదయం, తిరిగి మధ్యాహ్నం సమావేశం అయిన ఈ జన్యసంఘటన అధిష్ఠానవర్గం మంత్రివర్గ విస్తరణ గురించి ఏ నిర్ణయా నికీ రాలేదు. అధిష్ఠానవర్గంలో మొత్తం ఏడుగురు సభ్యులు.

నాగ విద్రోహుల్లో తీవ్ర విభేదాలు

ఫిజోతో చర్చలకు వెళ్లే (ప్రతినిధివర్గ (ప్రతిపత్తిపై

షిల్లాంగ్, మార్చి 11 : నాగాగ్రూపులలో తీవ్రమైన అభిప్రాయభేదాలు వచ్చా యనీ. అందువల్ల అజ్ఞాత నాగ వాయకుడు ఎ.జెడ్. ఫిజోను కలుసుకోవేందుకు వెళ్లదలచిన విద్రోహ నాగుల (ప్రతినిధివర్గంలోని తొమ్మం డుగురు తమ (ప్రయాణాన్ని రద్దు చేసుకున్నా రని నేడిక్కడ విశ్వసనీయంగా తెలిసింది.

ఈ (ప్రతినిధివర్గంలోని సభ్యులు "నాగ జాతీయులు"గా లండన్ వెళ్లాలని నాగాలలో అతివాదులు పట్టుబట్టటంవల్ల ఈ విభేదాలు వచ్చినట్లు తెలిసింది.

కాని నాగాలందు సార్వభౌమాధికారం వివాదాస్పద విషయంగా ఉన్నంత కాలం ఈ (ప్రతినిధివర్గం సభ్యులు భారత పౌరులగా వెళ్లడంలో (ప్రమాదంలేదని తక్కినవారు అన్నారు.

ఈ (ప్రతినిధివర్గంలోని ముగ్గురికి భారత (ప్రభుత్వం పాస్‌పోర్టులను జారీచేసినట్లు విద్రోహ నాగాలకు సన్నిహిత వర్గాలద్వారా తెలి సింది.

నాగాలకు, భారతప్రభుత్వానికి మధ్య జరు గుతున్న శాంతి సంప్రదింపులను శ్రీ ఫిజోకు వివరించడానికి ఈ (ప్రతినిధివర్గం లండన్ వెడుతుంది.

—

న్యూఢిల్లీ,మార్చి 10: రాజస్థాన్‌శాసనసభ సమావేశం మార్చి 22 నాడు, 14 న జరుగు తుంది అని శ్రీ సుఖాడియా (ప్రకటించారు.

నిర్బంధంలోవున్న (ప్రతిపక్ష నాయకులం దర్నీ లూలోగా విడుదలచేసి, ఆరోగ్యకర మైన వాతావరణం కల్పించబడుతుందని ఆయన అన్నారు.

రాజస్థాన్‌లో (ప్రభుత్వం ఏర్పాటు సమస్య

పునః పరిశీలనకై రాష్ట్రీ కాంగ్రెసుకు ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 11 : రాజస్థాన్‌లో గత కొద్దిరోజులుగా సంభవించిన పరిణామా లను పునఃపరిశీలించి, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే విషయంలో కొత్త నిర్ణయాన్ని తీసుకో వలసిందిగా రాజస్థాన్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీని, కాంగ్రెసుపార్టీ పార్లమెంటరీబోర్డు నేడు కోరినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేటిరాత్రి అత్యవసర సమావేశం జరిపింది. శ్రీ నెహ్రూ లాల్ సుఖాడియా ఆరోగ్య పరిస్థితిపై చర్చిం చింది.

ఉత్తరప్రదేశ్‌లోని రాజకీయ పరిస్థితి పైనా, పూర్తిమెజారిటీ స్థానాలు రాకపోయినా కాంగ్రెసుపార్టీ నాయకత్వాన సంప్రదింపులను ఏర్పాటు చేయగల అవకాశాలపైనా బోర్డు చర్చించింది.

—:o:—

మదురై, మార్చి 11 : నేడిక్కడ జరిగిన జారీము హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలో మొదటి రౌండులో ఆంధ్రజట్టు ఒరిస్సాను 2—1 గోలుల తేడాతో వోడించింది.

అట మొదటి అర్థభాగంలో స్కోరు 2—0

ఆంధ్రసచిత్ర వారపత్రిక చదవండి

చర్మవ్యాధులచే

బాధపడువారికి ముఖ్యవిషయం!

మా (ప్రధాన వైద్యులు

ఆర్ శంకరనారాయణకే B.A.B.L.

(ప్రసిద్ధసిద్ధ వైద్యులు సర్వాంగాధుల నిపుణులు శ్రీ(క్రీంద్రేంద్రులు వీ పన్నవాటు. తామర, తెల్లమచ్చలు, చిడుము పవాయువాగైరావ్యాధులు గలవారు వారిని సంప్ర దించి, ఔషధములు పుచ్చుకోనండి.

నెల్లూరు : 12 మార్చి—శ్రీ కోపల లాడ్జి, జె. బి. స్ట్రీట్.

చీరాల: 13 & 14 మార్చి—ఉడిపి లాడ్జి

గుంటూరు : 15 మార్చి—ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైల్వే స్టేషన్ రోడ్.

విజయవాడ: 16& 17 మార్చి—మోడరన్ కేఫ్, సాయిరంగం హోటల్.

ఏలూరు : 18 మార్చి—పసంత మహల్.

సంప్రదింపులవేళలు: ఉ. 8—12&సా.2—5

ANANDA VAIDYA SALAI PALNI (s. i.)

హాండ్‌లూమ్ హౌస్

దశమ వార్షికోత్సవము

1967 మార్చి 9 వ తేదీనుండి 15 వ తేది వరకు జరుపబడుచున్నది

10%

ఈ సందర్భములో వారి నూలువస్త్రాలమీద (ప్రత్యేక రిబేటు యివ్వ బడును

హాండ్‌లూమ్ హౌస్,

9 రతన్ బజారు, మద్రాస్-3.

క్రొత్తది! అపురూపమైనది!

ఎంతో సౌకర్యము!

మిటమిన్ సి సమృద్ధిగాకలిసిన

సౌమ్యపానీయము

పాల్‌టాబ్ యీనాటి నాజూకైన జీవన విధానం. ఇది ఒక క్రొత్త రకపు సౌమ్యపానీయము. ఎంత త్రాగినా యింకా త్రాగాలనిపించే రుచికలది. నీసాలక్కర్లేదు. నిలవ చెయ్యడానికి సంబంధించిన సమస్యలుండవు. ఒక గ్లాసుడు చల్లటి నీళ్ళలో ఒక పాల్‌టాబ్‌ను వెయ్యండి. అంతే! పానీయం తయారు! అది యెంతో నేదడీడుస్తుంది. అతి ఉత్తమమైనది!

గుర్తుంచుకోండి, పాల్‌టాబ్‌లో చక్కెరలేదు, లావెక్కించే కేలోరీలు లేవు. రసని రీతిలోగా పాల్‌టాబ్ ఎంతయినా త్రాగండి!

పాల్‌టాబ్

సౌమ్యపానీయపు బిళ్లలు

అన్ని (ప్రముఖ దుకాణములలో దొరుకును

ఇది తయారు. Boots అందుచే మీరు నమ్మకముంచదగినది.

NAS 665d

సుకర్నో అధ్యక్షపదవి, సర్వాధికారాలు రద్దు

ఇండొనీసియా తాత్కాలిక అధ్యక్షుడుగా సుహార్తో నేడే పదవీస్వీకారం

జకార్తా, మార్చి 11 : డాక్టర్ సుకర్నో 21 ఏళ్ల అధ్యక్షుడుపదవికి ఇండోనీసియా కాంగ్రెస్ నేడు వ్యక్తి ఇచ్చింది. తమ జేశ తాత్కా లిక అధ్యక్షుడుగా జనరల్ సుహార్తో ఆదివారం నాడు పదవీ స్వీకారం చేయగలరని కాంగ్రెస్ నేడు (ప్రకటిం చింది.

అధ్యక్షుని సహోద్యోగిగా డాక్టర్ సుకర్నోకు గల అధి కారాలన్నిటినీ రద్దుచేయా లనిఇండొనీసియా కాంగ్రెసు (ప్రత్యేక ఉపసంఘం నేడు తీర్మానించింది.

కాంగ్రెసు నేడు జనరల్ సుహార్తోను తాత్కాలిక అధ్యక్షుడుగా నేర్కొన్నది.

డా. సుకర్నోపదవిని, అధికారాలను తొం గించి, కాంగ్రెసు ఈ తీర్మానం చేయ జరిమిలా హింసుదపరాలకు పాల్పడుతు ఉం జరిగింది.

ఆస్ట్రేలియా అనియాలోని ఈ అగ్రరాజ్య ములో 21 సంవత్సరాలుగా కొనసాగు తున్న డా. సుకర్నో నిరవధ్యాధిపత్యంతీవిలో అంతమైపోట్టుగా కనిపిస్తోంది.

డా. సుకర్నోను మరికం అధ్యక్షుడుగా ఉంచాలని గట్టిగా వారించిన జనరల్ సుహా ర్తోకుకూడా ఇది ఒక దెబ్బగా కనిపిస్తోంది.

డా. సుకర్నోకు గల అధికారాలను ఆయన నుంచి తప్పించి, జనరల్ సుహార్తోకు ఖ్యా లిచి, ఎన్నిక

సుప్రీం కోర్టు కోర్ట్ నెం. 6575/66

అడ్వాన్సు నెంబరు 6575/66

వాది : మెసర్స్ రతన్ & కంపెనీ.

ప్రతివాది : కె. సూర్యనారాయణమూర్తి, మెసర్స్ సూర్యనారాయణ మూర్తి & సన్స్, ఆకులపురం (తూ.గో.జిల్లా) ఎ. పి.

రు. 523—75 లకు మీమీద దాఖలైన పై దావా 17—3—67 తేదీ వాయిదా వేయబడివున్నది. రంగా. యుల. కే. వాది తరపు అడ్వకేటు, మద్రాస్.



మీ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: స్ట్రీట్‌స్ట్రీట్ హౌస్, 4 జ స్ట్రీట్, దిన్‌షావాచాండ్, బొంబాయి.1

పోర్టు బ్లయర్ / మద్రాసు

m. v. 'అండమాన్స్'

పై నౌక ప్రయాణికులతో పోర్టు బ్లయర్‌నుండి 14—3—67 తేదీన మద్రాస్ బయలుదేరును. పోర్టు బ్లయర్ వెళ్లదలచిన ప్రయాణికులకు, నౌక మద్రాసు చేరినది మొదలు టిక్కెట్లు అమ్మబడును. వివరములకు:

ఏజెంట్లు:

జి. వి. వి. షేక్ మహమ్మద్‌రవుథర్ & కో. 41, లింగిటెట్టి వీధి, మద్రాసు —1.

టెలి : 22761 తంతి : SHIPINDIA'

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ విజయవాడ-3

టెండరు నోటీసు

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌కు సంబంధించిన విజయవాడ, పెనుగొండ (లేక) మారుటేరు (వ. గో. జి.), తెనాలి లేక పొన్నూరు కేంద్రములలో లూనా దిగువ మదనారింపబడిన వస్తువులకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

వివరములు :—

వస్తువులు : వరి, మొక్కజొన్న, పత్తి, పప్పుదినుసులు, నువ్వులు, వేరుశనగ, కూరగాయ విత్తనములు.

టెండరు ఫారములు ఆఫీసు పనివేళలలో ఆఫీసులో అమ్మబడును. టెండరు ఫారములు పంపించుటకు తపాలా ఖర్చు అదనము.

టెండరు డిపాజిట్లు : శుద్ధి చేయుటకు రు. 1000/— గుడ్డ సంచులు కుట్టుటకు రు. 200/— సదరు పై కవరుపై, స్టేటు బాంక్, విజయవాడలో చెల్లించుటకు వీలగు డ్రాఫ్టు లద్వారా 25—3—67 తేదీలోపున నేషనల్ సీడ్స్‌కార్పొరేషన్, విజయవాడ—3 కు పంపవలయును. యితరవివరములను ఆఫీసుద్వారా సంప్రదించవచ్చును.

** దినఫలం **

మాతన వ్యవహారాలకు: మార్చి 13 సోమవారం మంచిది. 14 మంగళవారం— సాయంత్రం 5—50 గంటలవరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. ప్రయాణాలకు: మార్చి 13 సోమవారం— తిథి మంచిది. నక్షత్రం మంచిది (మాతంగ యోగం మంచిది) 14 మంగళవారం—సాయంత్రం 5—50 గంటలవరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (అమృతయోగంమంచిది)(వర్జ్యమును,దుర్ముహూర్తమును గమనించవలెను)

జన్మ దిన ఫలం : మార్చి 13—వృత్తి వ్యాపారాల్లో ఆదాయం పెరిగినా, దానికి తగినట్లుగా వ్యయం కూడా పెరగడంవలన మీరు అదనంగా సాధించినది యేమీ ఉండక పోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాలు లభించగలవు. వంచత్వరం మధ్యలోమీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో మీరు ఇదివరకు చేసిన విన్నయాలు పరిత్యాగమైనవని రుజువు కావడంవలన సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

13.3 1967 సోమవారం

(శ. సం. 1888 ఫాల్గుణమాసం 22

మేషం

వృత్తి వ్యాపారాల్లో ప్రయోజనం లేని శ్రమకు గురికాగలరు. ఉద్యోగంలో యెవరినీ విశ్వసించి నమ్మడం తగదు. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు. భరణి నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. సంతానానికి శుభ్య సంతోషాలు లభిస్తాయి. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

కొన్ని వ్యవహారాల్లో మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. వ్యాపారంలో మాతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. మృగశిర నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

అన్ని వ్యవహారాల్లోను మీలక్ష్య విశ్వాసమే అనుకూలతను సాధించగలదు. మాతన వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

సింహం

ఈ దినం కూడా బాగా ఉండదు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో పెద్దవారు రాని కార్యభారాన్ని వహిస్తారు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతికూల సంచలనం పెరుగుతుంది. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

కన్య

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరువరకు నిలవదు ఇతరుల మీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. వినోద కారక్షేత్రాల్లో పాల్గొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తులా

వృత్తి వ్యాపారాల్లో కొంచెం శ్రమకలిగినా, దానికి తగిన ప్రతిఫలం లభించగలదు. సాంఘిక వ్యవహారాల్లో వాద ప్రతివాదాలకు దిగడం తగదు. ఉద్యోగంలో ఇతరుల విమిత్తం శ్రమకు గురికాగలరు. విశాఖా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మాతన విషయాలను తెల్సుకొంటారు. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

వృత్తిలో కొత్తవారి పోటీని యెదుర్కోవలసి వస్తుంది. మీకు యిష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసి వస్తుంది. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. అధికారులవలన అరుదలసిన వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభిస్తుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కుంభం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. శతభిషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. విలాస వస్తువులు కొంటారు. రేవతి నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

— మ. సే.

పాల కమీషనర్ శ్రీ ప్రభాకరరావు గుడ్లవల్లేరులో పాల శీతల కేంద్రానికి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

పంటలపై మందులు చల్లే ఏర్పాట్లు

పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో డాక్టర్ రెడ్డి వివరణ

ఏలూరు, మార్చి 7: పశ్చిమగోదావరిజిల్లా తాడేరు గ్రామంలో 100 ఎకరములు ఒకే ఇండ్రిక్షలో సార్వాపంట తరువాత పి.216 ఎస్. పిడుగురుపింజె ప్రత్తి పైరు పండిస్తున్న శ్రీడి. ఎస్. వి. రాజేశ్వరరావు గారికే లాభాన్ని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ టి.వి. రెడ్డిగారు సందర్శించి, ఇంతవిరివిగా ప్రత్తి పంటలుచేయాలని రైతులలో పిరే ప్రచారములని వారినభినందించారు. ప్రభుత్వ తరపున చేయగల సహకారమంతా చేసేందుకు వాగ్దానం చేశారు.

తరువాత శ్రీ రెడ్డిగారు అడవికొల్లు గ్రామంలో 5000 ఎకరాల రెండవపంట వరి పైరుపైన విమానం ద్వారా నత్యక్షణ అవుషధములను చల్లే కార్యక్రమాన్ని సందర్శించారు. ఇంకనూ ఈ విధంగా 4 వేల ఎకరములపైన మందు చల్లబడునని, వ్యవసాయదాలు ముందుకు వస్తే, ప్రతిపంట తరుణంలోకూడా ఇదే విధంగా మందు చల్లించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనీ, అందుకు రైతులు ఎకరానికి పందుకయ్యే ఖరీదు రు 400 మాత్రం చెల్లించవలసి ఉంటుందనీ యితర ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందనీ తెలిపారు.

భారత ప్రభుత్వ లోహ వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ సి. శివరాం ఉండాజవరం, మారుటేరు, ఆచంట గ్రామాలలో సంకరజాతి జొన్న, మొక్కజొన్న విత్తనముల ఉత్పత్తి కేంద్రాలు, క్రొత్తగా ఈ సంవత్సరం వ్యాప్తి చేయబడిన ఐ. ఆర్. 8 మేలు రకం వరిసాగు క్షేత్రాలు సందర్శించి, ఈ జిల్లాలో రైతులు, ఈ విధంగా హెచ్చు పంట యిచ్చే ధాన్యపు రకాలను పైరు చేయడంలో కనపరుస్తున్నఆసక్తిని ప్రశంసించారు. పేటిపారుదల సౌకర్యం గల చోట ఏరైతే సంవత్సరానికి 3 పంటలు కూడా పండించే ప్రయత్నం చేయవలసిందిగా రైతులను కోరారు. శ్రీ శివరాంగారి వెంట వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి, శ్రీ గూడూరి వెంకటచలం, (జాయింట్ వ్యవసాయ శాఖ కమీషనర్), శ్రీ జి. వి. రత్నం, శ్రీ బి. రామారావుగార్లు కూడా ఉన్నారు.

(స్వ. వి)

—:o:—

ఈ ఏడు ఎక్కువమందికి గర్భనిరోధకశస్త్రం

రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ లక్ష్యం

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాదు, మార్చి 8: కుటుంబ నియంత్రణోద్యమం సందర్భంగా 1967—68 సంవత్సరంలో ఒక లక్షమందికి గర్భ నిరోధక శస్త్రచికిత్స చేయాలని, రెండు లక్షలమందికి "లూపులు" అమర్చాలని, లక్ష్య నిర్ణయం జరిగింది.

1966—67 సంవత్సరంలో సుమారు 80 వేలమందికి గర్భ నిరోధక శస్త్రచికిత్సకి చేయాలనీ, లక్ష్య ఎబైవాలుగు వేలమందికి లూపులుఅమర్చాలనీ లక్ష్యం నిర్ణయించినోగా ఈ జనవరి మాసాంతానికి 44 వేలమందికి పైగా శస్త్ర చికిత్స చేయటం, 39 వేల మందికి లూపులు అమర్చటం జరిగిందని కుటుంబ నియంత్రణ శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

—:o:—

మూలబర్ల హైస్కూలు వార్షికోత్సవం

మూలబర్ల, మార్చి 8 : పశ్చిమగోదావరి జిల్లా మూలబర్ల హైస్కూలు వార్షికోత్సవము 4వ తేదీన గవర్నమెంట్ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. (ప్రధాన పెద్దలు శ్రీ ఎం. అశీర్వాదం వార్షిక దినదిక నివేదించారు. ఆర్థవిద్యభివృద్ధి, జపాన్ పర్యటనలు పురుషోత్తం ప్రసంగ విజ్ఞాన చిత్రాలలో భారత దేశాభివృద్ధి స్థితిని గురించి ప్రసంగించారు. మతము, వేదాంతము మాత్రమేకాక భవిష్యత్ విజ్ఞానంకూడా మన పాఠ్య గ్రంథాలలో ఎక్కువగా వివరించారు. విద్యార్థులకు జపాన్ మరి ప్రదర్శనములను సినిమాలు చిత్ర మేళములు, నాటికలు ప్రదర్శింపబడ్డాయి.

రాష్ట్ర వార్తలు

సోంపేట ప్రాంతం అభివృద్ధికి సూచనలు

ముఖ్యమంత్రికి ప్రతినిధివర్గం వినతి పత్రం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మార్చి 8 : సోంపేట అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతం, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యావిషయకంగా బాగా వెనుకబడి ఉన్నదని మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎం. తుంపీదాసు నాయకత్వాన శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఒక ప్రతినిధివర్గం, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి వినతి నిచ్చింది.

సూదూ భాగాలుగా విభజించదగిన ఆ ప్రాంతంలో సమాచార రవాణా సదుపాయాలు సంచినీరు, విద్యావసతులు తగినంతగా లేవనీ, పోర కొరత విస్తృతంగా కనిపిస్తున్నదనీ, జీవనభృతికోసం ప్రజలు పరిశ్రమలు ఉన్న సుదూర ప్రాంతాలకు వెళ్లవలసి వస్తున్నదనీ, ప్రతినిధివర్గం ముఖ్యమంత్రికి సమర్పించిన ఒక వినతిపత్రంలో పేర్కొన్నది.

సోంపేట ప్రాంతం సర్వతోముఖాభివృద్ధికై వినతిపత్రం పెక్కు సూచనలుచేసింది. పడిగం, కళింగదళ, గోపాలసాగరం ప్రాజెక్టులను, సస్యమిగడ్డ, దమ్మె దరసాగర పథకాలను తక్షణం అమలుపరచాలనీ వాటిని అమలు చేసినట్లయితే, లక్షలాది ఎకరాలకు నీటిపారుదల వసతులు ఏర్పడి, ఆహార రంగంలో ఆ ప్రాంతం స్వయంపోషకత్వాన్ని సాధించగలదనీ, ప్రతినిధి వర్గం తెల్పింది. ఇందు నిమిత్తము మందసాలో ఇంజనీరింగ్‌శాఖ ప్రత్యేక విభాగాన్ని ఒకటి ఏర్పాటుచేయాలని సూచించింది.

ఆ ప్రాంతంలో చెరుకు సమృద్ధిగా పండించే అవకాశం ఉన్నందున ఒక చెక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనికూడా ప్రతినిధి వర్గం కోరింది.

విద్యావసతులకు సంబంధించినంతవరకూ, సోంపేటలాటూ మొత్తముమీద మూడు సమగ్రమైన పాటశాలలు మాత్రమే కలవనీ, కళాశాల తొంబై మైళ్లదూరంలోని శ్రీకాకుళంలో ఉన్నదనీ, అందువల్ల సోంపేటలో గాని, పలాసాలోగాని ఒక కళాశాలను వెలకొల్పాలనీ సూచించింది.

రాజమండ్రిలో బియ్యం కొరత

పౌరసభలో ప్రముఖుల విమర్శ

రాజమండ్రి, మార్చి 8 : మొన్న సాయంత్రం, ఇక్కడ ప్రకాశం విగ్రహాంపై స్థానిక పబ్లిసిటీ పార్టీ ఆధ్వర్యాన, జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ముళ్లపూడి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన పౌర సభలో పట్టణ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి మాట్లాడుతూ పట్టణంలో బియ్యం సరఫరా ఎట్టి కుంటుబడి ఉన్నదీ మంచి బియ్యం కంటాబడటమే కనాకష్టమనుటయేగాక చాల డిపోలలో బియ్యం లేకుండా సంభవించినదీ వివరించారు.

పౌర సరఫరాజేసీ కలెక్టరు నిర్వహించిన పంతా బాధ లేదనీ బస్సులు పౌరసరఫరా శాఖ ఆధ్వర్యం వచ్చిన తర్వాత ఈ బస్సులు వచ్చాయనీ, 22వ తేదీ ఎన్నికల ఫలితాలు తెలిసిన మరునాడే 28వ తేదీన తాను, ఎన్నికలలో ప్రతి కక్షులను వదిలేసి అన్ని పార్టీలవారినీ కలుసుకుని,అన్ని పక్షాల తరపున జోరంగసభ జరిపి,ఆ సభాముఖంగా రోగిడవలెనే సివిల్‌కలెక్టరుద్వారా రాజమండ్రి పట్టణ ఆహార ధాన్యాల పౌర సరఫరా జరగాలనే విజ్ఞప్తి ప్రతిపాదన చేశామని చెప్పారు. దరిమిలా పౌరసరఫరాశాఖ కొద్దిగా బియ్యం పంపడంలోకి రావటం జరిగిందనీ, ఎన్నికలలో కలిగిన విజయంతోబాటు బాధ్యతలుకూడా వెంటనే తరుముకు వచ్చినవనీ, ఈ బాధ్యతలు నిర్వర్తించడంలో తాము ప్రజా సహకారంతో అభిలషిత్త సమాయములో పాల్గొంటామనే ధైర్యంగా ఉన్నామని చెప్పారు.

మిగతా జిల్లా అనుజడే తూర్పు గోదావరిలో కల్లా పెద్ద పౌరసమ్మేళన రాజమండ్రిలోనే మంచి బియ్యం నుప్పుడు—ఏదో రకమైన తగినంత లేకపోవడమూ ప్రభుత్వ నిర్వహణలుంటాంగంలోని లోటుపాటు పట్టిచూపిస్తున్నదనీ సభాధ్యక్షుడు శ్రీ ముళ్లపూడి వివర్తించారు.

(స్వ. వి.)

ఇ. వి. పద్మనాభన్ ప్రభృతులకు విధించిన శిక్ష

గాయపరుస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాదు, మార్చి 8 : "ఆంధ్రప్రదేశ్ లేక ఆంధ్రా చీకటి ప్రదేశ్" అన్న శీర్షికతో ఒక కరపత్రాన్ని ప్రచురించిన శ్రీ ఇ. వి. పద్మనాభానికీ, ఆయన సహచరులు ఇద్దరికీ ఆరవనగర మేజిస్ట్రేట్ విధించిన శిక్షను భాయపరుస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాలూకు ఒక డివిజన్ బెంచు నిన్న తీర్పు ఇచ్చింది.

దేశరక్షణ నిబంధనలలోని 5 (6), (9) నిబంధనల క్రింద, శిక్ష స్మృతి 506 సెక్షన్ క్రింద పై ముగ్గురు వ్యక్తులకు వెయ్యి ఏడువందలు నాలుగువందలు రూపాయలు చొప్పున జరిమానా, కోర్టువారు లేదివెళ్లే వరకు జైలుశిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ లోగడ తీర్పు ఇచ్చి ఉన్నారు.

ఈ తీర్పుపై మీద నిందితులు హైకోర్టునకు అప్పీలు చేసుకున్నారు. శిక్షను పెంచవలసిందని కోరుతూ ప్రభుత్వం కూడా అప్పీలు దరఖాస్తు పెట్టుకున్నది.

న్యాయమూర్తులు శ్రీయుతులు జస్టిస్ రెడ్డి, షర్ఫుద్దీన్ అహమ్మద్ గారలతో ఏర్పాటు అయిన డివిజన్‌బెంచు ఈ అప్పీళ్లన్నిటినీ తోసివేసింది.

చట్టరీత్యా ఏర్పడిన ప్రభుత్వంపై ద్వేషం కలిగిండడానికిరాష్ట్రంలోని వివిధ వర్గాల వారిమధ్య వైషమ్యాలుసృష్టించడానికి, ప్రభుత్వోద్యోగులపై దుర్భాషాన్ని రెచ్చగొట్టడానికి ఆ కరపత్రం ప్రచురించబడిందని ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

1963 ఏప్రిల్ మాసంలో ప్రచురించబడిన ఆ కరపత్రం అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్, పోలీసు ఇన్‌స్పెక్టరుజనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్‌గారలపై కొన్ని ఆరోపణలు చేసింది.

నిందితులతరపున శ్రీ పేమ్‌కుమార్ పై గాళ్, ప్రభుత్వం తరపున అడ్వకేట్‌జనరల్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం వాదించారు.

పండిత చిన్నమబ్రహ్మంకు స్వర్ణకంకణ బహూకృతి

రాజమండ్రి, మార్చి 8 : శ్రీ సిద్ధేశ్వర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయరు స్వామి వారి ఆధ్యక్షతను, నిన్న సాయంత్రం ఇక్కడ శ్రీరామకృష్ణ సేవా సమితిలో 60 లోపలుగా భాగవత కాలక్షేపం జరిపి, ప్రజాదరణపందిన, పండిత చిన్నబ్రహ్మంగారిని, రాజమండ్రి పౌరులు ఘనంగా సన్మానించారు. శ్రీ రంపా శంకర శాస్త్రి స్వాగతం చెప్పారు.

సుప్రసిద్ధ పండితులు శ్రీ మధునా పంతుల సత్యనారాయణశాస్త్రి, శ్రీ చిన్నయ్య బ్రహ్మానందాచార్యులు సభికులనుద్దేశించి ప్రసంగించారు.

వక్తృత్వ ప్రముఖులు శ్రీ సేట్ సంపత్కుమార్ బాంగ్ సభను ప్రారంభించారు. పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కొత్తరాంబాబు శ్రీ చిన్నయ్యబ్రహ్మంగారికి స్వర్ణ కంకణ ప్రదానంచేశారు. సర్వశ్రీ ఎన్.టి.వి.కోనప్పదాస్యులు ఇళగవరపు తమ్మయ్యలు, బుగ్గా పాపయ్యశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. (స్వ.వి.)

'ముక్తి పతనమందిరం' నందిగామలో ఏర్పాటు

నందిగామ, మార్చి 3 : లోగడ నాలుగు సంవత్సరాలనుండి పనూలుచేస్తున్న 'అదనపు భూపంపిణీ'ను రైతులకు తిరిగి యివ్వడంగాని లేక భవిష్యత్తులో పనూలుచేసే మామూలు కిస్తుకు జమకట్టుకోలేనంగాని జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీ యివ్వాలని కోరుతూ, నందిగామ జనసంఘ కార్యవర్గం తీర్మానించింది.

శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు అధ్యక్షతన జరిగిన లయా కార్యవర్గ సమావేశం న్యాయబద్ధమైన తీర్పు యివ్వడంలకు సుప్రీం కోర్టును అభినందించారు.

నూతన కార్యాలయానికి ప్రారంభోత్సవ సందర్భంలో యీ సమావేశం జరిగింది. ఈ కార్యాలయానికి అనుబంధంగా 'ముక్తి స్మారక సేవా మందిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఆ మందిర నిర్వహణకు శ్రీయులు కొమ్మూడి మద్యాలరావు అధ్యక్షులు) వీరు కోటేశ్వరరావు(ఉపాధ్యక్షులు) [illegible] (కార్యదర్శి) [illegible] (కార్యదర్శి) [illegible] కాని) ఎన్నుకోబడ్డారు.

ఏకేంద్రీకరణ సాధనలో పరిపాలనా వ్యవస్థ వైఫల్యం

ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 10: భారత్‌లోని పరిపాలనా వ్యవస్థ పెంచిన వైఫల్యాలలో అవసరాన్ని మించిన కేంద్రీకరణ ఒకటని, ప్రధాని కార్యదర్శి శ్రీ ఎల్. కె. జా పేర్కొని యిక్కడ అన్నారు.

'భారత అంతర్జాతీయకేంద్రం' లో అహమ్మదాబాద్ భారతీయమేనేజిమెంటు విద్యా సంస్థ విద్యార్థుల మధ్య జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రభుత్వరంగ సంస్థలు, చట్టబద్ధంగా ఏర్పడిన కార్పొరేషన్లు మరియు ప్రభుత్వ పరిపాలనం బాగా పెరిగినప్పటికీ, సమర్థమైన అనేకమైన నిర్ణయాలు జరిగిన కేంద్రాలు చాలా పరిమిత సంఖ్యలో ఉన్నవని ఆయన చెప్పారు.

భారతీయ రాజ్యాంగం పరిధిలో వికేంద్రీకరణకు అధిక ప్రాముఖ్యం యివ్వబడినప్పటికీ, గత పది సంవత్సరాల కాలంలోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో కేంద్రీకరణ వైపు మొగ్గు బాగా పెరిగిందని, ఆయన అన్నారు.

అధికసంఖ్యలో వున్న మంత్రిత్వశాఖల మధ్య సామరస్య సాధనకు గల ఆవశ్యకత పరిపాలనలోని కేంద్రీకరణకు అవరోధంగా ఉంటున్నదని శ్రీ జా చెప్పారు.

కేంద్రీకరణవల్ల బాగా దెబ్బతింటున్నది ప్రభుత్వరంగం సంస్థలని ఆయన అన్నారు. ప్రభుత్వయూ జమ న్యాయపుష్కార్పొరేషన్లు, కంపెనీలు స్వయం నిర్ణయాధికారం గల సంస్థలుగా పేర్కొనబడుతున్నప్పటికీ, వాటికి యివ్వబోయే అధికారాలు పరిమితంగా ఉంటున్నవని ఆయన చెప్పారు.

సామర్థ్యానికి అత్యంత వాంఛనీయమైన పనిముట్టుగా అంగీకరించబడిన అధికార వికేంద్రీకరణ, పరిపాలనకూ ప్రభుత్వ సంస్థల నిర్వహణకూ చేయగల సహాయం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వికేంద్రీకరణకు అవరోధాలుగా పేర్కొనబడుతున్నవి అధిగమించరావివి కావని ఆయన చెప్పారు.

—:o:—

రాజమండ్రిలో స్టేట్ బ్యాంకి కొత్త శాఖ

శ్రీ ప్రభాకర్ ప్రారంభోత్సవం

రాజమండ్రి, మార్చి 6 : రాజమండ్రి నగరంలో స్టేటుబ్యాంకు ఇప్పేసుసేట శాఖకు, ఈ రోజున, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ట్రెజరీ అకౌంట్స్‌శాఖ డైరెక్టరు శ్రీ పి.వి. ప్రభాకర్ ప్రారంభోత్సవం జరిపారు.

రాజమండ్రి స్టేట్ బ్యాంక్ ఏజెంటు శ్రీ ఎ.వి. రావు స్వాగతమిచ్చారు.

శ్రీ ప్రభాకర్ నూతన శాఖకు ప్రారంభోత్సవం జరుపుతూ మనిత్తిడి ఎక్కువగా ఉన్న చోట్లలో విజయవాడ, రాజమండ్రి, అనకాపల్లి, విజయనగరంలలో అదనపు సబ్ ట్రెజరీలు ప్రభుత్వమే ఏర్పాటుచేసిందనీ, స్టేట్‌బ్యాంకుకూడా ఈ పని తీసుకుని గడువు నించి ఇప్పేసుసేటశాఖ వెంకట్టుపడం అభినందనీయమనీ, ఈ ప్రారంభంచేసే అవకాశము రాష్ట్రప్రభుత్వోద్యోగియైన తను కివ్వడం సంతోషదాయకమనీ, ఈ కొత్త శాఖ అతిస్వల్ప కాలంలో వ్యాపారాభివృద్ధిచేసి వృద్ధిగాగలదనీ తీవించారు.

30 సంవత్సరములక్రిందట ఉద్యోగ విరమణ చేసిన ఇంజీనియర్ బ్యాంకుఏజెంటు శ్రీ పాలుగుపాటి సుబ్బారావుగారుకూడా ప్రసంగించారు.

ఇప్పేసుసేటశాఖ ఏజెంటు శ్రీ సమ్మిడిదల సాంబశివరావు వందన సమర్పణచేశారు. పురప్రముఖులు డాక్టర్ నాగేశ్వరరావు, శ్రీ ఎ.వి. రెడ్డి (అసెంబ్లీ) ప్రభృతులు చాలమంది పాల్గొన్నారు.

(స్వ.వి)

బాపట్ల "బుక్ బాంక్" రోటరీ క్లబ్ ప్రారంభం

బాపట్లపట్టణంలో రోటరీక్లబ్‌ఆధ్వర్యంలో, రోటరీ గవర్నరు శ్రీ ఎ.బి. రామానంద్ రాకను పురస్కరించుకొని "బుక్‌బాంక్"ను ప్రారంభించారు. ఎడ్యుకేషన్ సొసైటీ(ఆర్ట్స్) అండ్ సైన్సెస్ కళాశాల నిర్వాహకులు లాంచనంగా రెండు పుస్తకాలను రోటరీ ఇన్నరువరి నుండి తీసుకొన్నారు.

పట్టణంలో పరిశుభ్రమైన హోటలుగా శ్రీ రామకృష్ణా అండ్‌హోమ్‌ను పరిగణించి రోటరీక్లబ్బువారు యోగ్యతాపత్రమును గౌరవద్వారా ప్రసాదించారు.

రోటరీ ఆదర్శాలనుగూర్చి గవర్నరు పసంగించి మాట్లాడినారు. ఒకవిధంగా బ్యాంకు సమితి చేస్తున్న కృషిలాంటిదేనే రోటరీక్లబ్ కూడా ప్రసంచవ్యాప్తంగా వున్నందున చేయగలుగుతున్న దన్నారు.

కార్యదర్శి డాక్టర్ మాడుపెల్లి అర్ ప్రసాద్ తన నివేదికలో ఈ సంవత్సరం జరిగిన కార్యకలాపాలను వివరించారు.

అధ్యక్షులు డాక్టర్ కె. సత్యనారాయణరావు గూడా ఉపన్యసించారు. గవర్నరు(గవర్నరు ప్రతినిధి, గూడూరు రోటరీ అధ్యక్షులు శ్రీ సీ. వి. రామయ్య, తెనాలి, చీరాల రోటరీక్లబ్బు అధ్యక్షులు, స్థానిక ప్రముఖులు పాల్గొనారు.

బాపట్ల యస్.జి.జి. కళాశాల అధ్యక్షులు శాస్త్రివ్యాసకులు (శ్రీ పసుపులేటి అధ్యక్షతన గిరిజనోద్యోగులకు సమావేశం జరిగినది. గిరిజనోద్యోగులకు గుంటుంచి పెన్సిళ్లు పుస్తకములు పంపిణీ జరిగినవి. కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరావు వివరించారు.

ఒంగోలు కళాశాల ఉత్సవాలు

సినీ నటుడు జగ్గయ్యకు, ఇంద్రకంటికి సన్మానం

ఒంగోలు, మార్చి 8 : స్థానిక పి.వి.ఎస్.ఆర్. మెమోరియల్ కళాశాల విద్యార్థి సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన శనివారం నాడు 4, 5 తేదీలలో సాంస్కృతిక కోత్సవము, కళాశాల వార్షికోత్సవము వైభవముగా జరుగనున్నవి. మార్చి 4వ తేదీన సాంస్కృతికోత్సవము సందర్భంగా ఏర్పాటుచేయబడిన సభలో, ప్రఖ్యాత కవిసంగీతులు అయిన శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి గారికి సన్మానము జరిగినది. విద్యార్థి సాంస్కృతిక సమితి తరపున కళాశాల అధ్యక్షులు శ్రీ కె.వి. పున్నయ్య శ్రీ ఇంద్రగంటికి మాతన వస్త్రములు సమర్పించి సత్కరించారు. కళాపాస్తి ప్రభుత్వ కళాశాల అధ్యక్షులు శ్రీ పి. వెంకటరామయ్య సభకు అధ్యక్షతవహించారు. సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ హనుమచ్ఛాస్త్రిగారు "సమసాహిత్యంలో నా పాత్ర" అనే విషయంపై ప్రసంగిస్తూ, ఆంధ్ర సాహిత్యంలో పాటను, నవీన పోకడలను, సాహిత్య విమర్శ మొ

సమైక్యంగా సమస్యల పరిష్కారానికి కృషి

వాయకురాలిగా ఎన్నికైన వెంటనే కాంగ్రెస్ వాదులకు ఇందిర విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 12:

రానున్న కాలంలో ఎదురు కాగల సమస్యలను ఎదుర్కొనడానికి కాంగ్రెస్ వారందరూ సమైక్యంగా కృషిచేయాలని, పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి నేడు ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్‌వారికి విజ్ఞప్తిచేశారు.

ఎన్నిక అవతరణం శ్రీపతి గాంధి మాట్లాడుతూ, కాంగ్రెసేతర ప్రభుత్వాలు పని చేస్తున్న రాష్ట్రాలతో కేంద్రం సంబంధాల సమస్య కూడా ముఖ్యమైనదేనన్నారు. ఈ విషయం పరిశీలించటానికి త్వరలో ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేస్తున్నామనీ, వారందరికీ ఈ విషయమై లేఖలు వ్రాయటం కూడా అరిగిందనీ, అయితే సమావేశం తేదీ నిర్ణయం కాలేదని ఆమె పేర్కొన్నారు.

దేశం ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో, పార్టీ తిరిగి తమపై విశ్వాసం ప్రకటించినదనీ, ఈ విశ్వాసం తమను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నదనీ శ్రీమతి గాంధి అన్నారు. తమ భావాలు ప్రకటించడానికి వీలులేక కూడా కావడం లేదన్నారు.

భారత్ ప్రస్తుతం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నదని ఆమె చెప్పారు. ఎన్నికల తర్వాత పార్టీకి ఎదురైన మొట్టమొదటి సమస్యను కాపాడుకోవడం ద్వారా ఎదుర్కొనటం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే భుజం భుజం కలిసి పనిచేసి, ఎదురయ్యే కష్టాలన్నింటినీ సమర్థంగా ఎదుర్కొనగలమని తాము విశ్వసిస్తున్నామన్నారు.

దేశాన్ని ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నవని శ్రీమతి ఇందిర చెప్పారు. వీటిలో పాతవి కొన్ని, కొత్తవి కొన్ని ఉన్నవనీ, కొన్ని సమస్యలు భయోత్పాతం కూడా కలిగిస్తున్నవనీ ఆమె వివరించారు.

కాంగ్రెస్‌కు చిక్కులు ఎదురవటం ఇది మొదటిసారికాదని చెబుతూ, మనకు మహోజ్వలమైన సంప్రదాయాలున్నవని, వీటినుంచి మనం బలాన్ని, ఉత్తేజాన్ని పొందుతున్నామని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌లో బలహీనతలు లేకపోలేదనీ, అయితే వీటిని తొలగించి సంస్థను పటిష్టం చేయవలసి వున్నదని ప్రధాని చెప్పారు.

పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు పొందిన పరాజయాలను ప్రస్తావిస్తూ, వత్తులు ఈ విషయం మనసులో వుంచుకొని, ప్రజాస్వామ్యాన్ని బలహీన పర్చే చర్యలకు పాల్పడరాదని ఆమె హెచ్చరించారు.

తమ భుజాలపై గురుతరమైన బాధ్యత మోపబడినదనీ, ఈ భారం ఒక్క వ్యక్తి మోయగలిగినదికాదు గనుక, పార్టీ యావత్తు కలసి కృషి చేయాలని ప్రధాని సెప్పారు.

కొత్తగా ఎన్నికైన సభ్యుల స్వాగతం పలుకుతూ, దేశానికి వారు ఎంతో విలువైన సేవ చేయగలరని ఆశిస్తున్నామని శ్రీమతి ఇందిర అన్నారు.

ఎన్నికల్లో వోడిపోయిన వారికి సానుభూతి తెలుపుతూ, దేశ శ్రేయస్కామునులై కృషి చేసిన పెక్కు సువరిచిత ముఖాలను మనం ఇప్పుడు సభలో చూడజాలమనీ, అయితే వారు ఎక్కడవున్నా పార్టీ వ్యవహారాల్లోనూ, జాతీయ వ్యవహారాల్లోనూ ఆసక్తిగా పనిచేయగలరని ఆశిస్తున్నామని ప్రధాని అన్నారు.

అపోహలన్నీ 'గతం గతః' అనుకోవలసిందని, పరస్పర విశ్వాసంతో నూతనాధ్యాయం ప్రారంభించాలని శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తేనే పార్టీని పరిపుష్టంచేసి, దాని ఉన్నతాదర్శాలను నిలబెట్టిన వారమవుతామన్నారు.

అపోహలకు కృంగి పోకుండా, ప్రజాభ్యుదయంకోసం, సంక్షేమంకోసం పురోగమనం సాగించగలమని తాము ఆశిస్తున్నామని శ్రీమతి ఇందిర ఉద్ఘాటించారు.

ఏకగ్రీవ ఎన్నిక

(1 వ పేజీ తరువాయి)

కంటినట్లు శ్రీ సేన్ ప్రకటించారు.

అంతకుముందు శ్రీ దేశాయ్‌ను, శ్రీ కామరాజును పాటలు తీసి పుష్పమాలాలంకృతులను చేశారు.

శ్రీమతిగాంధి హాలులోకి రాగానే అసంఖ్యాకంగా రేడియోజన్ కెమెరాలు, ఫ్లాష్ కెమెరాలు పనిచేయడల ప్రారంభించాయి.

శ్రీమతి గాంధికి గులాబిమాలను సమర్పించారు. శ్రీమతి గాంధి శ్రీ మొరార్జీదేశాయ్ వేదికపై శ్రీ కామరాజుకు అటునిటు కూర్చున్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు కార్యదర్శులు, ప్రధాన ఎన్నికోద్యోగికూడా వారితో పాటు కూర్చున్నారు.

వేదికపైనుంచి భాగంలో సుభాష్చంద్రబోస్ చిత్రపటం ఎద్దుదీప్తిపాలో అలంకరించబడివుంది. పేకు పత్రాలలో పుష్ప డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, పండిత నెహ్రూలు నెహ్రూ, జవహర్‌లాలు నెహ్రూ అతిథర జాతీయ నాయకుల చిత్రపటాలు ఈ చరిత్రాత్మకమైన సంఘటనలకు మూగసాక్షులుగా వున్నాయి.

శ్రీ కామరాజు మైకుదగ్గరకు వెళ్లి ఎన్నికల నిర్వహణకు లక్షేంచారు. ఆ మైకు రెండుసార్లు పనిచేయలేదు. శ్రీ కామరాజు తమిళంలో చేసిన ప్రసంగాన్ని సహదాయ కాంగ్రెసు శాసన సభా పక్షనేత యాదుసేనుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ ఆంగ్లంలో పనికి అనువదించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు ప్రసిద్ధ న్యాయవాది [illegible] తదితరులతో కలుసుకున్న ఫోటో.

కేంద్ర ప్రభుత్వ విధానాలు ఖండిస్తే పాటిల్‌కు ముప్పు

రాజాజీ షరతు

ఆహ్మదాబాదు, మార్చి 11— ఏదో ఒక ఉప ఎన్నికలో శ్రీ ఎస్. కె. పాటిల్ ఏకగ్రీవంగా లోక్‌సభకు ఎన్నికకావాలంటే అందుకు ఆయన చెల్లించవలసిన మూల్యం ఏమిటో స్వతంత్రపార్టీ స్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ విధానాలను ఖండిస్తూ శ్రీ పాటిల్ ఒక ప్రకటన చెయ్యాలన్నదే ఆయన నిర్ణయించిన మూల్యం.

పారి కామికపత్ర, కేంద్ర ప్రభుత్వ మాజీ వాణిజ్యమంత్రి అయిన శ్రీ పి. హెచ్. భాభాకు వ్రాసిన ఒక లేఖలో శ్రీ రాజగోపాలాచారి తమ షరతులేమిటో వివరించారు.

ఎన్. ఎస్. పి. నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేతిలో వోడిపోయిన శ్రీ పాటిల్ ఉపఎన్నికల్లో రాజ్యసభ పార్లమెంటులో తిరిగి ప్రవేశించగలిగేందుకు స్వతంత్రపార్టీ సహకరించాలని సూచిస్తూ శ్రీ భాభా, వ్రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం.

శ్రీ జస్టిస్ రాయ్ పెద్దమా మృతివల్ల ఉప ఎన్నిక జరుగవలసి ఉన్న భావనగర్ లోక్‌సభ నియోజక వర్గానికి అభ్యర్థిని నిర్ణయించేందుకు మహా సమావేశమైన గుజరాత్ స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులకు శ్రీ రాజగోపాలాచారి, శ్రీ భాభాకు పంపిన ప్రత్యుత్తరాన్ని అందజేయటం జరిగింది.

అండమాన్, నికోబార్ దీవుల అభివృద్ధి

ఢిల్లీలో ఉన్నత స్థాయి చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 10: అండమాన్, నికోబార్ దీవుల బహుముఖ అభివృద్ధికి సంబంధించిన వివిధ సమస్యలగురించి నిన్నదేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చింపబడింది.

సమావేశానికి హాజరైనవారిలో ఆ దీవుల నుంచి ప్రధానంగా లోక్‌సభకు ఎన్నికకాబడిన ప్రతినిధి శ్రీ కె.ఆర్. గణేష్‌కూడా ఉన్నారు.

దీవులకుగల కీలక ప్రాముఖ్యం గురించి శ్రీ చవాన్ నొక్కి చెబుతూ, వాటిని అభివృద్ధి చేయుటకు తీవ్రమైన శ్రద్ధ వహించాలని ప్రతినిధులకు దీవుల పరిపాలనా నిర్వాహకులకు ఉద్బోధించారు.

ఎన్. ఎస్. పి. నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేతిలో వోడిపోయిన శ్రీ పాటిల్ ఉపఎన్నికల్లో పార్లమెంటులో తిరిగి ప్రవేశించగలిగేందుకు స్వతంత్రపార్టీ సహకరించాలని సూచిస్తూ శ్రీ భాభా, వ్రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం.

శ్రీ జస్టిస్ రాయ్ పెద్దమా మృతివల్ల ఉప ఎన్నిక జరుగవలసి ఉన్న భావనగర్ లోక్‌సభ నియోజక వర్గానికి అభ్యర్థిని నిర్ణయించేందుకు మహా సమావేశమైన గుజరాత్ స్వతంత్ర పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులకు శ్రీ రాజగోపాలాచారి, శ్రీ భాభాకు పంపిన ప్రత్యుత్తరాన్ని అందజేయటం జరిగింది.

రాజస్థాన్ పరిస్థితిపై ప్రధాని, రాష్ట్రపతితో గవర్నర్ చర్చలు

మంత్రివర్గం ఏర్పాటుకు సుఖాడియాను ఆహ్వానించటం సవ్యమేనని వాదం

న్యూఢిల్లీ, మార్చి 11—రాజస్థాన్ గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద్ రాష్ట్రపతి డాక్టర్ వి. వి. రాఘవయ్య, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని నేడు ఇక్కడ కలుసుకున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి, డాక్టర్ సంపూర్ణానంద్‌గారల సమావేశానికి దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా హాజరయ్యారు.

రాజస్థాన్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా తాను సభ కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియాను తాము ఆహ్వానించిన దురిమిలా రాష్ట్రంలో కలుగుతున్న పరిణామాలను గూర్చి గవర్నర్, ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ సుఖాడియాను తాము ఆహ్వానించటం "సవ్యమే"నని, "రాజ్యాంగ రీత్యా సాకుల హక్కులకు" ఆదర్శ విపరీతమైనదేనని డాక్టర్ సంపూర్ణానంద్ పి. టి. ఐ. విలేకరులకు చెప్పారు.

రాజ్యాంగ బద్ధమైన పద్ధతి ఉండగా, ప్రతిపక్షం ఆందోళన పద్ధతి అనుసరించడానికి పూనుకొనటం "దురదృష్టకర"మనీ, ప్రతిపక్షాలు తమ బలాన్ని నిరూపించుకోగలిగేందుకు నిర్ణీత తేదీకి ముందు గానే శాసన సభను సమావేశపరచటం జరుగుతున్నదనీ డాక్టర్ సంపూర్ణానంద్ వివరించారు.

శిక్షాస్మృతి 144 సెక్షన్ క్రింద జారీ అయిన ఉత్తర్వును ఉల్లంఘించినందుకు అరెస్టు చేసిన ప్రతిపక్ష నాయకులను విడుదల చేయగలమని స్వతంత్ర పార్టీ నాయకురాలు మహారాణిగాయత్రి దేవికి కొంతకాలం క్రితం వాగ్దానం చేయటం జరిగిందని తెల్పుతూ, ఆ పని చేయలేదన్న ఆరోపణ వచ్చిందన్నారు. గవర్నర్‌గా తనకీ విషయంతో నిమిత్తం లేకపోయినా, వాస్తవ పరిస్థితిని వివరించదలచుకున్నానని చెబుతూ, విడుదల చేయడానికి మేజిస్ట్రేట్ల ద్వారా ప్రతిపక్ష నాయకులకు ఉత్తర్వులు అందజేయబడ్డాయనీ, అయితే నిషేధపు ఉత్తర్వును ఉల్లంఘించిన వారినందరినీ విడుదల చేస్తే తప్ప, విడుదల కావడానికి వారు నిరాకరించారని ఆయన అన్నారు. విడుదల చేసినట్లయితే తాము "ధర్నా" చేయగలమని కూడా ప్రతిపక్ష నాయకులు అన్నారనీ, అలాంటప్పుడు వారిని విడుదల చేయటంలో అర్థంలేదనీ వివరించారు.

'పరిపాలనసంస్కరణల సంఘంరద్దుతావాలి'

శ్రీ హరేకృష్ణ మెహతాబ్ సూచన

కలకత్తా, మార్చి 10 : శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన ఏర్పడిన పరిపాలనా సంస్కరణల సంఘం, నేడు దేశంలో రాజకీయ పరిస్థితి మారిపోయినందున, నిరుపయోగమైనదని ఒరిస్సాలోని అసంతృప్తి కాంగ్రెసు నాయకుడు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ పేర్కొన్నారు.

ఈ సంఘాన్ని వెంటనే రద్దుపరచడం సమంజసమనికూడా ఆయన అలోచిస్తున్నారు.

ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పుదృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం అంతరంగికంగాను, అంతర్జాతీయంగాను కొత్త విధానాలను చేపట్టాలని, కేంద్రంలో కాంగ్రెసు పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నప్పటికీ, ప్రధానమైన విధానాలు అన్ని పక్షాల సంయుక్త వాయకత్వక్రింద అమలుజరగాలని ప్రజలు తీర్పు చెప్పారన్నారు.

కొత్త పరిస్థితిని కాంగ్రెసుపార్టీ గుర్తించడం వివేకమని, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపట్ల కొత్త వైఖరులు చేపట్టవలసి అవసరమని శ్రీ మెహతాబ్ పేర్కొన్నారు.

స్వెత్లానా ప్రయాణానికి అమెరికా గూఢచారి సహాయం

న్యూయార్క్, మార్చి 12— స్వెత్లానా స్టాలిన్‌ను లోనికి పంపకు తీసుకోవటంలో న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయోద్యోగి అమెరికా గూఢచారి సంస్థ ప్రతినిధి అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక వెల్లడించింది.

ఆ అధికారి పేరును శ్రీ రాబర్ట్ ఎన్. రాయటీగా గుర్తించారు. అతడు అమెరికా రాయబార కార్యాలయంలో విదేశీ వ్యవహారాల విభాగంలో ఆర్థిక రాజకీయ శాఖలో రెండవ కార్యదర్శి. అంతేగాక అతడు సి. ఐ. ఏ. గూఢచారి అని టైమ్స్ పేర్కొంది.

గుంటకలాంలో ఘోర అగ్నిప్రమాదం

ఒకబాలునిదుర్మరణం: 800 గృహాల పరశురామప్రీతి

విజయనగరం, మార్చి 12 : విజయనగరం తాలూకాలోని గుంటకలాం గ్రామంలో ఈనెల 9వ తేదీన సంభవించిన ఘోరమైన అగ్నిప్రమాదంలో అయిదు సంవత్సరాల బాలుడు దుర్మరణం పాలయ్యాడు. 800 గృహాలు కూడా పరశురామప్రీతి అయినవి. పెద్ద మొత్తంలో ధాన్యం, కలప కూడా తగులబడిపోయాయి. మొత్తం ఆస్తి నష్టం వాటిగు లక్షల రూపాయల వరకు వుంటుందని భావిస్తున్నారు. (స్వ. వి.)

బెంగాల్, బీహార్ కాబినెట్లలో పి. ఎస్. పి. పాల్గొనే సమస్య

పార్టీ జాతీయ కార్యవర్గంలో తీవ్ర అభిప్రాయ భేదాలు: చీలికకు అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 11:

బెంగాల్, బీహార్ మంత్రి వర్గాలలో ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులు సాల్గొనటంపై ఆ పార్టీ జాతీయ కార్యవర్గంలో నేటిరాత్రి అభిప్రాయభేదాలు వచ్చాయి.

ఉద్రిక్త వాతావరణంలో చర్చలలో నేడు అరు గంటలపాటు కొనసాగిన కార్యవర్గ సమావేశం ఎలాంటి నిర్ణయానికి రాలేకపోయింది.

పార్టీలో ఒక పెద్ద చీలిక తీసుకు వచ్చే అవకాశం కనిపిస్తున్న ఈ చర్చను కొనసాగించేందుకు కార్యవర్గం రేపు ఉదయం మళ్లీ సమావేశపుతుంది.

లోక్‌సభలోని ప్రజాసోషలిస్టువర్గం నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేదీ, బీహార్, బీహార్ రాష్ట్రాలలో సంకీర్ణ ప్రత్యేక పరిస్థితులు ఉన్నందున, ఆ రెండు రాష్ట్రాల మంత్రివర్గాలలో చేరేందుకు ఆ యా రాష్ట్ర విభాగాలకు అనుమతి ఇవ్వాలని వాదించినట్లు తెలిసింది.

పార్టీ పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. హెచ్. వి. కామత్, కోశాధికారులపై ఆ అనుమతి మంజూరు చెయ్యాలన్నారు.

మైసూరుకు చెందిన శ్రీయుల్కా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సందర్భంలో రాష్ట్ర విభాగాలకు స్వేచ్ఛ ఇవ్వాలన్న తీర్మాన సభాపక్షం వాదాన్ని బలపరచారు.

బీహార్‌కు చెందిన శ్రీ జగన్‌సింగ్, బెంగాల్‌కు చెందిన శ్రీ సురేంద్ర కుందు (ఈ ఉభయులకు ఆయా రాష్ట్రాలలో మంత్రివర్గాలు కష్టజీవులు) తమ తమ రాష్ట్రాల మంత్రివర్గాలలో ప్రజాసోషలిస్టు పార్టీ పాల్గొనవలసిన అవసరాలను వివరించారు.

సంకీర్ణ ప్రభుత్వాలలో చేరడాన్ని వ్యతిరేకించినవారిలో బీహార్ పి. ఎస్. పి. అధ్యక్షుడు, కార్యదర్శులు ఉన్నారు. వీరు ఆ రాష్ట్ర పార్టీలో మెజారిటీ సభ్యులవారు అయిపోయారు.

కేవలం, శ్రీ ఎం. ఆర్. చంద్రపాండే, ప్రధాన కార్యదర్శి ముకుట్ బిహారీలాల్ అనుకూలమని తెలుస్తోంది.

ఈ సందర్భంలో పట్టు, పంతాలతోకూడిన వైఖరిని అనుసరిస్తున్నప్పటికీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. గోరే, మంత్రివర్గాలలో చేరడాన్ని వ్యతిరేకించడానికి స్థిరచిత్తుడుగా ఉన్న శ్రీ ప్రేమ్‌భసీన్ ఏమి ప్రకటించలేదు.

సంకీర్ణ మంత్రి వర్గాలలో చేరడంపై గత ఆక్టోబరు నాటికి పార్టీ జాతీయ మండలి నిర్ణయించిన ఫలితాలు జారీచేయవలసిందని బెంగాల్, బీహార్, మైసూరు ప్రభుత్వాలు, కార్యదర్శిని కోరాయి.



ఇప్పుడు అది మలకుంగా లభించుచున్నవి

పుస్తకములు

రి పుస్తకముల పెట్టె రు. 5—50
(1) కాక్కోక శాస్త్రం (2) సుహాగాన్ (3) మంచిన పద్యములు (4) 84 ఆసనములు (5) రహస్య ఫోటోఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2—. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS,
(APD-7) Beat No. 13, Aligarh.

పుష్పము మీ ఆదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులోనేమిజరుగబోవునదిస్పష్టమవగలదు. మీ పరిస్థితి ఎవ చర్యనుసరించి దేన్ని మీరు తెలుసుకోగోరినట్లయితే ఒకపోస్టుకార్డుపై ఒక మీకు ఇష్టమైన ఒక పుష్పంపేరునన్నా, మీరు వ్రాయుట లేదీ, వేళమీరము లున్నాసరియైన చిరునామా యున్నా వెంటనే వ్రాసినవలెడి. జ్యోతిష శాస్త్రములలోని రహస్యములితముమూలంగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినలేది లగాయతు 12 మాసములలోను మీయొక్క ఆదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయములకలుగునో, ఉద్యోగం విషయంలో గుంచిచెడలు, మార్పులు, ఆరోగ్యవిషయం, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖం, సంతానం, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక లాభం మొదలగువానివిగురించి ప్రత్యేకంగా మాసవారీగా వ్రాసి రు. 1—25 పైవరకు మాత్రమువి.పి.గా పంపగలం. (వి.పి.చార్జీలు ప్రత్యేకం). దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలపగలము. నివారములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన లోగట్టా మీకు తృప్తిగాలేనియెడల పైకము వాపస చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.
Pt. DEVDUTT SHASTRI RAJ JYOTISHI
[A. P. M.] Post Box No. 86. JULLUNDUR CITY

ఎదిగే కురుపులా? కండరముల నొప్పా?
వాపుతో బాధా?
నొప్పినుండి
త్వరితమైన ఉపశమనము పొందుటకు
జాన్సన్స్* బెల్లాడొనా ప్లాస్టరు
వాడండి!

జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది. దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడిచేయవక్కరలేదు లేక గుడ్డమీద వట్టిందనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని అర్హతలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు చేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యమూ ఉంటుంది.
* ట్రేడ్‌మార్కు.
ఎల్లప్పుడూ జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరును అందుబాటులో పెట్టుకోండి!
జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫోర్బెట్ స్ట్రీట్, బొంబాయి-23

సుప్రసిద్ధమైన ప్లేయర్స్
వారి నాణ్యతకోసం తీసుకోండి

కామరాజ్ విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

మైతే మన విధానాలలో తగు మార్పులు చేసుకోవడానికి కూడా వెనుతీయరాదు." అని శ్రీ కామరాజ్ విశదం చేశారు.

ప్రజలు తమ పరిస్థితులు సత్వరం బాగుపడాలని కోరుతున్నారనీ, ఆ కోరికను వెరవేర్చటం అవసరమనీ ఆయన చెప్పారు.

వివిధ రాష్ట్రాలలో పాకాంగ్రెసు పార్టికి కలిగిన పరాజయాలను, కేంద్రంలో కాంగ్రెసు సంఖ్యాబలం తగ్గిపోవడాన్ని ప్రస్తావించి శ్రీ కామరాజ్ ఇలా అన్నారు: "ఈ ఎన్నికలు చెప్పిన గుణపాఠం మనం నేర్చుకోవాలి. ప్రజల సాధక బాధకాలను శీఘ్రంగా నివారించడానికి చర్యలు తీసుకోవాలి."

"ఈ వేళ మనం శ్రీమతి గాంధినీ మన నాయకురాలుగా ఎన్నుకున్నాం. ఆమెపై విశ్వాసం ఉంచాం. భవిష్యత్తులో మనం జటిలమైన సమస్యలను పరిష్కరించుకోవలసి ఉంది. ఈ సమస్యలను పరిష్కరించే బాధ్యతను ఆమె స్వీకరించారు. ఆమెతో మన హృదయ పూర్వకంగాను, పూర్తిగాను సహకరించి, ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల కష్టాలను వీలైనంతవరకూ తగ్గించడానికి కృషి చేయాలి. ఈ పనులను ఆమె ఎదుర్కోగలుగుతారని నేను విశ్వసిస్తున్నాను.

"ఈ ఎన్నికలు మనకు అనేక గుణపాఠాలను నేర్పాయి. పెక్కు రాష్ట్రాలలోమనం పెదారిటీ సంపాదించుకోలేక పోయాం".

పార్టీలో కట్టుదిట్టమైన క్రమశిక్షణ పాటించాలని శ్రీ కామరాజ్, సభ్యులకు చెప్పారు. పార్లమెంటులో పార్టీబలం తగ్గిపోయినందున, మనం జాగ్రత్తగా నంతకాలం సభ్యులు ఢిల్లీలోనే ఉండి, కలబద్ధంగా పార్లమెంటుకు హాజరు కావాలని కూడా ఆయన సూచించారు.

"అన్ని సమస్యలను మనం మన పార్టీ సమావేశాలలో చర్చించుకోవాలి. అలా చేస్తేనే సవ్యమైన నిర్ణయానికి రాగలుగుతాం. మన విధానాలలోనూ, కార్యక్రమాలలోనూ లోపాలు ఉన్నవేమో చూచుకోవాలి. విధానాలు సరియైనవే అయినా, వాటి అమలులో లోపాలు ఉండవచ్చు. అందువల్ల విధానాల అమలులో లోపాలు ఉన్నవేమో పరిశీలించుకోవాలి. విధానాల అమలులో లోపం ఉన్నట్లు నాకు అనిపిస్తోంది. మన విధానాలను, కార్యక్రమాలను ప్రజలు ఆమోదించారు. అందువల్ల వాటిని సాధ్యమైనంత త్వరలో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవటం అవసరమని నేను భావిస్తున్నాను. శ్రీమతి గాంధి స్వీకరించిన గురుతర బాధ్యతను మనం పంచుకుని, మన విధులను, నిర్వహించాలి."

"శ్రీమతి గాంధికి పూర్తిగా పూర్తిగా సంపూర్ణ సహకారం అభివృద్ధిచేయవలసిందని మీకు పదేపదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. పార్టీ నాయకురాలుగా శ్రీమతి గాంధిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను." అని కు॰ శ్రీ కామరాజ్ అన్నారు.

బ్యాంకుల జాతీయీకరణ సమస్య

చర్చకు ప్రధాని విముఖత

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈవేళ పార్లమెంటులోలో జరిపిన గోష్ఠి సందర్భంగా, బ్యాంకుల జాతీయీకరణ సమస్య ప్రస్తావన వచ్చింది.

బ్యాంకుల జాతీయీకరణ వ్యవహారం కాంగ్రెసుపార్టీ ఎన్నికల ప్రణాళికలో కూడా ప్రస్తావించబడిందని పేర్కొంటూ, ఆ ప్రణాళికను అమలుచేయడానికి ప్రభుత్వానికి ఎంత కాలం పడుతుందని విలేకరులు శ్రీమతి గాంధిని అడిగారు.

జాతీయీకరణ అన్నపదం ఎన్నికల ప్రణాళికలో ఉన్నట్లు తాము భావించటం లేదని ఇందుకు ప్రత్యుత్తరంగా శ్రీమతి గాంధీ తెల్పారు.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో "బ్యాంకులపై సమాజం అదుపు" అని పేర్కొనబడినట్లు విలేకరులు ఎత్తిచూపారు.

అటుతేలే శ్రీమతి గాంధి, అది ప్రభుత్వ విధానానికి సంబంధించిన విషయమని చెప్పి, ఆ ప్రశ్నను దాటవేశారు.

మంత్రివర్గం

(1 వ పేజీ తరువాయి)

వాటిని పరిశీలించడం జరుగుతుంది.

ప్రశ్న : శ్రీ మొరార్జీదేశాయ్ స్థానంలో పరిపాలనా సంస్కరణల సంఘం అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారు ?

సమాధానం : ఈ విషయాలన్నీ పరిశీలించబడతాయి.

ప్రశ్న : శ్రీ దేశాయ్‌ని మీ మంత్రివర్గములో చేర్చుకోవడంవల్ల పార్లమెంటుకు మధ్యంతర ఎన్నికల సమస్య తగ్గిందనికాని, వాచ్చిందనికాని మీరు భావిస్తున్నారా ?

సమాధానం : మధ్యంతర ఎన్నికలతో దీనికి సంబంధం ఉందని నేను అనుకోవడం లేదు.

ప్రశ్న : గతపారి మీరు పోటీలో గెలుపొందారు. ఈసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. దీనివల్ల ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో ఏమైనా లేడా వుంటుందా ?

సమాధానం : లోగడ మన సీనియర్ నాయకులలో ఒకరైన శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభుత్వం వెలుపలనుండి పూర్తి సహకారం అందజేశారు. ఈసారి ఆయన ప్రభుత్వం లోపలనుండి తోడ్పడుతారు. అందువల్ల ఏమీ వంటి లేదా ఉండదు.

మంత్రివర్గం రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 12.:

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేరు ఉన్నలం ఒకలేఖద్వారా తన మంత్రివర్గం రాజీనామాను రాష్ట్రపతికి అందజేశారు. కొత్త మంత్రివర్గాన్ని ఏర్పరచమని రాష్ట్రపతి ఇక ఆమెను ఆహ్వానిస్తారు.

కేరళలో క్లిష్ట ఆహార పరిస్థితి

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రకటన: తక్షణ సహాయానికై విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 11

కేరళలో ఆహార పరిస్థితి క్లిష్టంగా వున్నదని అతివాద కమ్యూనిస్టు నాయకుడు, లోక్‌సభ సభ్యుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

శ్రీ గోపాలన్ గురువారంనాడు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైతో మద్రాసు నుంచి కేరళకు బియ్యం సప్లయి సమస్యను గురించి చర్చించారు. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడంలో కేరళ ప్రభుత్వానికి తమిళనాడు ప్రజలు, ప్రభుత్వం తప్పక తోడ్పడగలదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

మద్రాసు పాత ప్రభుత్వం కేరళకు 20 వేల టన్నుల బియ్యం సప్లయికి హామీ ఇచ్చిందని తాను అన్నాదురైకి తెలియజేశానని ఆటువంటి హామీ ఏదైనా వుంటే అది వెంటనే అమలుజరగలదని శ్రీ అన్నాదురై తనకు హామీ ఇచ్చారని గోపాలన్ తెలిపారు.

కేరళ కోసమని కేంద్ర ప్రభుత్వం మద్రాసులోని కొంత మేరకు బియ్యం నిల్వలు సేకరించి వుంచిందని, కనీసం వీటినైనా ఆ రాష్ట్రానికి వెంటనే తరలించవచ్చునని ఈ విషయంలో కొంత జాప్యం జరుగుతున్నదని. దీనిపై తాను ప్రధాన మంత్రికి వ్రాశానని ఆయన చెప్పారు.

కేరళ తనకు లభించే 115 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని అఖిల భారత అవసరాలకు లభింపచేస్తూ భారతీయ సమైక్యతా భావాన్ని పరిరక్షించి, పటిష్టం చేస్తున్నదని, కాని కేరళకు అత్యవసరంగా బియ్యం పంపవలసిన సమస్య వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం తన బాధ్యతలను త్రోసిపుచ్చి, కేరళ ప్రజలు తమ వ్యక్తిపై ఆధార పడాలని, లేదా మ డాలని వాంచిస్తున్నదని శ్రీ గోపాలన్ అన్నారు.

ఒక వ్యక్తికు శ్రీ గోపాలన్ సమాధాన మిస్తూ కేరళకు సంబంధించినంతవరకు ఆహార ధాన్యాలు పండించే ఎకరాల విస్తీర్ణాన్ని పెంచే సమస్యలేదని, అభ్యమైన భూమిని మెట్ట భూమిగా మార్చి వాణిజ్య పంటలకు అనువైన సధనిగా మాత్రమే రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.

తమిళనాడు అవసరాలు తీరిన తర్వాత మిగులు బియ్యం మాత్రమే కేరళకు పంపవలసిందిగా మద్రాసును కోరడం జరిగిందని ఆయన చెప్పారు.

కేరళలో తోటలను జాతీయం చేయాలన్న తమ వాదాన్ని అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంగల ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? అని ప్రశ్నించగా, రాష్ట్రానికి కాగల కొన్ని అదనపు ఖర్చులు భరించేందుకు రాష్ట్రానికి తగిన వనరులను కేంద్రం లభింప చేయాలి, లేదా తోటల జాతీయకరణ ద్వారా వనరులను పెంపొందించేందుకు రాష్ట్రానికి అనుమతి ఇవ్వాలి అని గోపాలన్ అన్నారు.

కేంద్రం మాలించిన విధంగా బియ్యం ధర పెంచరాదని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని, దీనివల్ల అదనంగా ఆరు, ఏడు కోట్ల రూపాయల వ్యయం అవుతుందని, ఎస్. డి. ఎల్ కోర్కెలు తీర్చేందుకు అయిదు లేక ఆరు కోట్ల రూపాయలు అవసరమని, తోటల జాతీయకరణకు కేంద్రంఅంగీకరించని పక్షంలో, రాష్ట్రానికి ధనం సమకూర్చాలని ఆయన అన్నారు.

—:o:—

23 న ఒరిస్సా అసెంబ్లీ సమావేశం

భువనేశ్వర్, మార్చి 11—ఒరిస్సా శాసన సభా సమావేశం మార్చి 23 ఉదయం 11 గంటలకు జరగాలని గవర్నర్ డాక్టర్ ఎ. ఎన్. ఘోష్లా ఉత్తర్వు చేశారు. ఈ సమావేశం మార్చి 31 వరకూ ఉంటుంది.

శాసన సభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు మార్చి 17 వ అసెంబ్లీ హాలులో ప్రమాణం స్వీకరిస్తారు. ఈ ప్రమాణ స్వీకరణోత్సవం నిర్వహించడానికి పండ కిశోర్ మిశ్రా ఎం. ఎల్. ఎ. (స్వతంత్ర)ను గవర్నర్ నియమించారు.

మార్చి 18 వ తేదీన శాసన సభకు కొత్త సభాపతిని ఎన్నుకుంటారు. సభాపతి ఎన్నిక జరిగేవరకూ తాత్కాలిక సభాపతిగా శ్రీ పద మాలి పట్నాయక్‌ను గవర్నర్ నియమించారు.

మార్చి 23 వ తేదీన గవర్నర్ శాసన సభ సమావేశం ప్రారంభిస్తూ ప్రసంగిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ సింగ్ బడ్ 67—68 సంవత్సరం బడ్జెట్‌ను, 66-67 అనుబంధపు బడ్జెట్‌ను ప్రవేశపెడ్తారు. జనతా ఆయన బడ్జెట్ ప్రసంగం ఏదీ ఉండదని తెలుస్తోంది. మార్చి 24వ బడ్జెట్‌పై వోటింగ్ జరుగుతుంది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambhu Prasad, Phone : Vijayawada 5667, 5226.

బొంబాయి ఈశాన్య లోక్‌సభ స్థానం

బొంబాయి, మార్చి 11 . బొంబాయిలోని ఈశాన్య లోక్‌సభ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికలో పోటీచేయడానికి కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించడం, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసుకు పెద్ద సమస్యగా తయారైంది.

ఈ స్థానంలో వెస్టిన శ్రీ ఎస్.జి. బార్వే ఆకస్మిక మరణం కారణంగా ఖాళీ ఏర్పడింది.

శ్రీ ఎస్.కె. పాటిల్ ఢిల్లీనుంచి సోమవారం వారు తిరిగి రాగానే కాంగ్రెసు అభ్యర్థికోసం అన్వేషణ ప్రారంభమవుతుంది.

ఈశాన్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గంలో తిలక్ నగర్, అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. వీటిలో టాణా, కర్జాన్ అసెంబ్లీ సీట్లు మహారాష్ట్ర పి.ఎస్.పి. ఆధీనంలో ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాలలోనే శ్రీ బార్వేకు ఎక్కువ వోటు వచ్చివుండేవి, ఉప ఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించడంలో మహారాష్ట్ర పి.సి. దే పైచేయిగా ఉండవచ్చునని భావిస్తున్నారు.

శ్రీ కృష్ణ మీనన్ తిరిగి ఈ నియోజకవర్గములోనే పోటీచేయవచ్చునికూడా భావిస్తున్నారు. జనసంఘం ఈ సారి తమ అభ్యర్థిని పోటీ పెట్టగలమని ప్రకటించింది. శ్రీ మీనన్ గనుక ఈ స్థానంలో పోటీచేయడానికి నిర్ణయిస్తే, ఆయనతో సమానముగా ఉన్న ప్రముఖ వ్యక్తిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించడం బి.పి.సి.సి.కి పెద్ద సమస్యగా తలెత్తింది.

ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ ఫెర్నాండెస్‌తో పోటీచేసి వోడిపోయిన శ్రీ ఎస్.కె. పాటిల్ ఈ ఈశాన్య బొంబాయి లోక్‌సభ ఉపఎన్నికలో పోటీచేయక పోవచ్చునని బి.పి.సి.సి.కి సన్నిహితంగా ఉండే వర్గాలవారు తెలియజేశారు.

శ్రీ మీనన్‌తో పోటీచేసి నెగ్గుకుని రావాలంటే మహారాష్ట్రకు చెందిన అభ్యర్థే ఉండాలని రాజకీయవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంలో లెఫ్టినెంట్ జనరల్ ఎస్.పి.పి. థోరట్, శ్రీ టి.ఆర్. వరదాచారి పేర్లు వినవస్తున్నాయి.

ఖనిజ సంపద వృద్ధికి వివిధ కర్మాగారాలు

పలు ప్రాంతాలలో ఏర్పాటుకు రాష్ట్రప్రభుత్వ యోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 10

రాష్ట్రంలో ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకొనే లక్ష్యంతో అనేక కర్మాగారాలను నెలకొల్పే విషయం ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది. కొన్ని ప్రాజెక్టులు యిదివరకే చేపట్టడమో, పని చేయటం ప్రారంభం అవటమో జరిగింది

పశ్చిమగోదావరిజిల్లా ద్వారకాతిరుమల సమీపంలో తాపీమిశ్రదుంగా కనుగొన్న "బాల్క్లే"ను వినియోగించి, సుట్టను శుద్ధిచేసే కర్మాగారం నెలకొల్పుటకు సన్నాహాలు అరుగుతున్నవని ఖనిజ అభివృద్ధి సంస్థ వర్గాలవారు తెలియజేశారు. ప్రస్తుత బ్రిటన్, ఐపోర్టులుంచి యీ ముడిసరుకు తెప్పించుకోవాలంటే ఏ-20 లక్షలు విదేశీమారకద్రవ్యం ఖర్చు చేయబడుతున్నదని పేర్కొన్నారు.

శ్రీకాకుళంజిల్లాలోని కొండమనూరు వద్ద ఖనిజ అభివృద్ధి సంస్థ గ్రాఫైటు విక్రేపాలను కనుగొన్నది. అక్కడ యీ గ్రాఫైట్ ఉపయోగించే కర్మాగారం నెలకొల్పాలని సంస్థ పరిశీలిస్తున్నది.

కడపజిల్లా పులివెందులవద్ద ఆస్బెస్టాస్ ఉత్పత్తిని ఏడాదికి 3 వేల టన్నులకు పెంచుటకు మరొక కర్మాగారాన్ని నెలకొల్పుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి.

నెల్లూరుజిల్లా గూడూరులో వైకా ఇన్సులేషన్ బ్రిక్స్ కర్మాగారం లుబిపరకే ఏర్పాటయింది.

హైదరాబాద్ పరిసరాల్లో లభ్యం అయిన క్వార్ట్జ్‌ను వినియోగించి షాద్‌నగర్‌వద్ద 10 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి చేసే లక్ష్యంతో సిలికా సాండ్ కర్మాగారం నెలకొల్పబడింది. ఇది గాజుపరిశ్రమలో బాగా ఉపయోగిస్తారు. దేశంలోని గాజుపరిశ్రమలకు ఏటా 1.6 లక్షల టన్నుల సిలికాసాండ్ కావలసి వుంటుంది.

పరిశ్రమకు ముడిసరుకు లభ్యం చేయుటకు, విదేశీమారకద్రవ్యం ఆదాచేయుటకు యీ కర్మాగారాలను నెలకొల్పుతున్నారు.

ప్రైవేటు పారిశ్రామికులకు అవసరమైన సాంకేతిక సహాయం అందచేయటం ప్రధాన సమస్య అనీ, ఈ సహాయం అందజేయగలిగితే రాష్ట్రంలోని ఖనిజసంపద బాగా వినియోగంలోకి రాగలదనీ ఖనిజ అభివృద్ధి సంస్థ అధికారులు తెలియజేశారు.

కాంగ్రెసును దృఢంగా పునర్నిర్మించాలి

ప్రదేశ్ కాంగ్రెసుసంఘాలకు ఎ. ఐ. సి. సి. సర్క్యులర్

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు ఒక సర్క్యులర్‌లో, కాంగ్రెసు పార్టీని దృఢతరమైన పునాదులపై ధైర్యోత్సాహంతో నిర్మించవలసిన అవసరతను గురించి, అఖిల భారత కాంగ్రెసు కమిటీ గట్టిగా తెలియచేసింది.

వివిధ రాష్ట్రాలలో ఎన్నికలలో పార్టీకి అపజయాలు కలిగిన కారణంగా, యిది చాల అవసరం అయిందని ఆ సర్క్యులర్‌లో తెలియజేశారు.

వ్యవస్థకు సంబంధించిన ఎన్నికల కార్యక్రమమునుకూడ ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలకు ఎ. ఐ. సి. సి. అందజేసింది.

—:o:—

నిజామాబాద్ అల్లర్లకు గురైనవారికి సహాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : నిజామాబాద్‌లో ఇటీవలి అల్లర్లలో తమ నివాసగృహాలను కోల్పోయినవారికి సహాయ కార్యక్రమాలను ప్రారంభించారు. 278 గృహాల పునర్నిర్మాణానికై, ఒక్కొక్క గృహానికి 30 రూపాయల నగదు, 3 జింక్‌రేకులు ఇచ్చారు. 21,640 రూపాయల విలువగల వరికరాలు, నగదు, ఆరు కేంద్రాలలో పంచిపెట్టారు.

జిల్లాకలెక్టర్ శ్రీ టి. ఎల్. శంకర్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ పవిత్రన్‌లు అన్ని కేంద్రాలు పర్యవేక్షించారు. శ్రీ శంకర్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ దొమ్మీలలో మరణించినవారి కుటుంబాలకు ప్రత్యేకసహాయం అందజేయడం జరుగుతుందని చెప్పారు.

సహాయ కార్యక్రమాలకై ముఖ్యమంత్రి నిధినుంచి 5 వేల రూపాయలు, నిజామాబాద్ సహకార చక్కెరఫ్యాక్టరీ 1500, వివిధ సంస్థలు 4351 రూపాయలు విరాళం ఇచ్చినవి.

రాజస్థాన్ సమస్యలో సత్వరం రాష్ట్రపతి జోక్యం అవసరం

ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం విజ్ఞప్తి: గవర్నర్ చర్యపై విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 10.

రాజస్థానిలో కాంగ్రెసేతర పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగేందుకు రాష్ట్రపతి సత్వరం జోక్యం కల్పించుకోవాలని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నేడు కోరింది.

సార్వత్రిక ఎన్నికలలో "మెజారిటీ" పక్షంగా తేలిపోయిన కాంగ్రెసు పార్టీ నాయకుణ్ణి, గవర్నర్ ఆహ్వానించి రాజ్యాంగ ధర్మాన్ని ఉల్లంఘించారని కార్యవర్గం ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

రాష్ట్రంలో ప్రస్తుతం "ప్రమాదకర" పరిస్థితి నెలకొనడానికి గవర్నరే బాధ్యులని కార్యవర్గం పేర్కొంది.

ఉత్తరప్రదేశ్‌లోసంయుక్త విధాయక్‌దళ నాయకుణ్ణి ప్రభుత్వంఏర్పాటుచేయవలసిందిగా కోరాలని ఆ రాష్ట్రం గవర్నర్‌కుసమాదేశం పంపిస్తే చేసింది.

కార్యవర్గం నేటి మధ్యాహ్నం మూడు గంటలసేపు సమావేశాలు జరిపిన అనంతరం ఈ తీర్మానాన్ని విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికలలో పార్టీ సాధించిన ఫలితాలను చర్చిస్తూ రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో ఏర్పడిన పరిస్థితిని పరిశీలించింది.

నేడు ప్రారంభమైన కార్యవర్గ సమావేశం మూడు రోజులపాటు కొనసాగుతుంది. ఎన్నికల అనంతరం దేశంలో నెలకొన్న పరిస్థితిని గూర్చి రేపు సుదీర్ఘమైన చర్చ జరుగుతుంది.

నేటి సమావేశానికి 14 మంది కార్యవర్గ సభ్యులు, లోక్‌సభ్యులు తులు పాల్గొన్నారు. శ్రీ సురేంద్రనాథ్ ద్వివేది, శ్రీ హెచ్. వి. కామత్ తదితరులు పాల్గొన్నారు. శ్రీ నాథ్‌పాయ్ సప్రింగ్‌హోమ్‌లో విశ్రాంతి తీసుకుంటున్నందున ఈ సమావేశానికిహాజరు కాలేకపోతున్నారు

ఇటీవల మరణించిన సోషలిస్టు ఉద్యమ ప్రముఖులు శ్రీ కె. కె. నాయర్, శ్రీ లోహియా ప్రభృతుల సంస్మరణ కార్యవర్గం శ్రద్ధాంజలి ఘటించింది.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 10 : శ్రీ ప్రాంక్ అంథోనీ, శ్రీ ఎ.ఎస్.టి. బారో, ఇద్దరూ లోక్‌సభకు తిరిగి నామినేటుచేయబడ్డారు.

వీరుభయులూ పూర్వపు మూడు లోక్‌సభలలో సభ్యులుగా నామినేటు చేయడం జరిగింది.

ఉథాంట్ భారతయాత్ర

న్యూయార్క్, మార్చి 11: ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ తాత్కాలికంగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం వచ్చే నెలలో భారత్‌లో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. ఆయన ఏప్రిల్ 10 న న్యూఢిల్లీ చేరుకొంటారు. 11 వ తేదీన న్రిహా బహుమతిని స్వీకరిస్తారు.

భారత్, మలేసియా వాణిజ్యం

వచ్చే నెలలో మంత్రుల స్థాయి చర్చలు

కౌలాలంపూర్, మార్చి 11—భారత్, మలేసియాల మధ్య వాణిజ్యానికి సంబంధించి ఉభయదేశాల ప్రతినిధివర్గాల మధ్య జరుగుతున్న చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండా ముగిశాయి. ఈ చర్చలు వచ్చే నెలలో ఢిల్లీలో మంత్రుల స్థాయిలో మరలా జరుగుతాయి

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ డి. కె. శ్రీనివాసాచారీ విలేఖరులతో మాట్లాడుతూ చర్చలు విఫలం కాలేదని, కొన్ని అంశాలను పరిష్కరించుకొనడం కోసం మలేసియాకు వ్యవధిని ఇవ్వడానికి వాయిదా పడినవని, ఆ అంశాల పరిష్కారానికి మంత్రివర్గ స్థాయిలో చర్చలు అవసరమని చెప్పారు.

భారత ప్రతినిధివర్గం గత రాత్రి స్వదేశానికి బయల్దేరింది.

రాజభరణం సవరణకు ముఖరంజా విజ్ఞప్తి

కింగ్‌కోఠీలో అనేకమైన మార్పులు

హైదరాబాద్, మార్చి 11— తమకులు అనే నిధినియోగం చేయాలని ముకరంజా నిశ్చయించారు. ఈ భరణంలో కోటిరూపాయల విలువగల ఫలకనామా భవనంకూడా.

నిజాం మంజూరు చేసే రాజభరణాన్ని నిలిపివేయడం జరిగిన వెంటనే దీనిపై విజాం వారసుడు ప్రిన్స్ ముకరంజా బహదూర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరవచ్చును. ప్రిన్స్ ముకరంజాకు రాజభరణం క్రింద పాతిక 20 లక్షల రూపాయలను ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వ్యక్తిగత నిజాంకు 50 లక్షల రూపాయలను యిచ్చేవారు.

రాజ ప్రాసాదంలోని 14 వేల మందిని పోషించడం నిజాం వారసునిగా ప్రధాన వారసుడుగా తయారైనది. ఈ 14 వేల మందిలో ఎక్కువమంది ఎలాంటివని, చేయవలసినంటివారు. రాజ ప్రాసాదంపై పాతిక కోటి రూపాయల వ్యయం అవుతుందని ప్రాసాద వర్గాలవారు పేర్కొన్నారు.

ప్రాసాదాన్ని ఆధునికం చేయడానికి నిజాం రాజప్రతినిధులు కొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇటీవలే అయితే మంచి సీటిని దూరాన వున్న జామిలిని గుర్రాలపై తెచ్చేవారు. ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి చెప్పారు. అరడజనుకు పైగా వున్న పెద్ద పెద్దభవనం నిజాం ముఖ్య సలహాదారుడయిన శ్రీ జహీర్ అహ్మద్ ఈ విషయాలను విలేఖరులకు తెలియజేస్తూ, కింగ్‌కోఠీ వ్యవస్థ సంతటిని ముకరంజా పునర్వ్యవస్థీకరించవలసి వచ్చిన్నారు.

31 సంవత్సరాల వయస్సుగల ముకరంజా మంచి మెకానిక్ అని అయన చెప్పారు.

ముకరంజా ప్రస్తుతం "భారత దేశంలో తక్కువ ఇష్టాలు" అనే గ్రంథాన్ని వ్రాస్తున్నారని ఆయన తెలిపారు. ముకరంజా ఒక ట్రాక్టర్‌ను పూర్తిగా పూర్తిగా తిరిగి బిగించారని ఆయన చెప్పారు.

ఎలిజబెత్ రాణి సంతాప సందేశం

నిజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ పర్యటనం పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ బ్రిటిష్‌రాణి ఎలిజబెత్, ఇందిరాగాంధీ, సిక్కిం మహారాజు, అగాఖాన్, పి. రాజగోపాలాచారి ప్రభృతులు సందేశాలు పంపించారు.

విశాఖలో సూపర్‌బజార్ ప్రారంభానికి ఆటంకం

విద్య-సహకారశాఖలమధ్య తగాదాకారణం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11— విద్యాశాఖకు, సహకార శాఖకు మధ్య పేచీ కారణంగా విశాఖపట్టణంలో సూపర్ బజార్ ప్రారంభానికి అంతరాయం కలిగినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం బీచ్ రోడ్‌లో ఈ సూపర్ బజార్ ఏర్పాటుకు నిర్ణయించారు. ఇది పట్టణ మధ్యస్థంలో ఉన్న భవనం. ఆ తర్వాత సహకారశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా సహకార సంఘాల రిజిస్ట్రార్, జిల్లా పరిషత్ అధ్యక్షులు భవనాన్ని తనిఖీచేసి బాగున్నదని ఆమోదించారు. కాని ఈ భవనం ఖాళీ చేయడానికి విద్యాశాఖ ఇష్టపడడం లేదు.

ఇప్పుడు ఈ వ్యవహారం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. ప్రభుత్వం నిర్ణయం చేసిన ఒకవారం రోజులలోగా సూపర్‌బజార్ ప్రారంభించగలమని అధికారులు అంటున్నారు.

పోతే సికిందరాబాద్‌లో సూపర్‌బజార్ ఏర్పాటు విషయంలో ఇంతవరకూ జరిగిన పని రాష్ట్ర ప్రభుత్వం సూపర్ బజార్ ప్రారంభించగలదా, ఇందుకు ఒక భవనం అంటూ ఉన్నదా అని కేంద్ర ప్రభుత్వం లేఖ అడగటం మినహా మరేమీ జరుగలేదని తెలిసింది.

సికిందరాబాదులో కూడా అందరికి అందుబాటులో ఉండేలా నగర మధ్యంగా ఉండే భవనంకోసం సహకార శాఖవారు ప్రయత్నిస్తున్నారు. భవనం దొరకగానే సూపర్‌బజార్ ప్రారంభిస్తారు. హైదరాబాద్‌లో సూపర్ బజార్ బాగా నడుస్తున్నందువల్ల ఇతర చోట్ల కూడా బాగా నడవగలమని అధికారులు ధైర్యంగా ఉన్నారు.



తామరా?
అమృతాంజన్ లిమిటెడ్‌వారి
డెర్మల్ ఆయింట్‌మెంటు
రాస్తే అమోఘమైన గుణం ఇస్తుంది.
దురదలకు పాసిన కాళ్లకు కూడా బాగా పనిచేస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ
JWT AM/DA 361


మీ సైకిల్‌కు కావాలి ప్రపంచ ప్రసిద్ధమైన బ్రాంటన్ సైకిల్ ఫిట్టింగులు వాడండి
బ్రాంప్టన్ సైకిల్ విడిభాగాలను పరాయించి మీ సైకిల్ మిడనుంచి ప్రతిఫలాన్ని పొందండి. అవి బాగా మన్నుతాయి. అతి కచ్చితంగా తయారు కావింపబడ్డాయి. రాపిడగల ఫ్రిక్షన్ భాగాలు ప్రత్యేక ట్రీట్‌మెంట్ విధానంలో "కేస్ హార్డెన్డ్" చేయబడినవి.
ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, యు. కె. వారి సన్నిహిత సభ్యంతో తయారు చేయబడినవి. 50 సంవత్సరాల కాలంలో అభివృద్ధి కావింపబడిన నిర్దిష్టమైన కచ్చితపు నియమాలను బలిష్టతలను అనుసరించి ఉంటాయి.
బ్రాంప్టన్ సైకిల్ ఫిట్టింగులనే వాడండి. బాగా మన్నడానికి కచ్చితంగా తయారైనవి.
®
రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.
బ్రాంప్టన్ ఫిట్టింగ్స్ లిమిటెడ్ యు. కె.
ఇండియాలో తయారుచేయువారు.
టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా,
అంబత్తూరు, మద్రాసు-53.
హోల్‌సేల్ట్లు: ట్యూబ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు-1.
(ఉపయోగించుటకు రిజిస్టరు కావింపబడింది)
IWT-TIC-B 380

ఫిలిప్స్‌లో ప్రత్యేకతను పొందినవివే
PHILIPS ఫిలిప్స్
అమోఘమైన ఖజానా
రేడియోలు
నేడు రేడియోలో మంచి కిమ్మతు చేసేవి
"సూపర్ స్క్వేర్‌లా"
వేరియబుల్ కెపాసిటర్
శబ్ద సమామాతములేని శబ్దగ్రహణాన్ని కల్గిస్తుంది. ట్యూనింగ్ సౌకర్యం కలిగి ఉంటుంది .... ఫిలిప్స్‌వారి విపులమైన కల్పనా వైభవము ప్రపంచ ప్రసిద్ధి పొందిన విజ్ఞాన జిజ్ఞాసలతో సంపన్నత పొందినవి.
గ్రెయిన్ ఓరియెంటెడ్ టైకోనాల్ మ్యాగ్నెట్ లౌడ్‌స్పీకర్
ఈ విశిష్టకరమైన లౌడ్‌స్పీకరు కాంత ధర్మములు నిరంతరము ఉంచుకొనునట్లు డిజైను కావింపబడినది పరివర్తనము లేని శబ్ద ప్రతిపాదన దీర్ఘకాలం రేడియో పనిచేసేవరకు కలిగిస్తుంది.
ప్రత్యేకమైన అడియో బౌట్‌పుట్ సర్క్యూట్
పేటెంట్ కావింపబడిన ఈ సర్క్యూటు ఆశ్చర్యకరంగా అతి తక్కువ బ్యాటరీ ఖర్చుతో, బ్యాటరీ వోల్టేజి తగ్గినప్పుడు కూడా సంతృప్తికరంగా పనిచేస్తుంది.
ఫిలిప్స్ విజయవంతమైన ఈ మూడు రేడియోలను మీరు ఏ దేశంలో కొన్నానరే భారత దేశంలో ప్రతిచోటా ఫ్యాక్టరీ కడిన కలిగిన డీలర్లు సర్వీసు సౌకర్యము ఉంటుంది. ఫిలిప్స్ వారు మాత్రమే అమ్మకానంతరపు సర్వీసును కలిగిస్తారు.
ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ మైనరు:
7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు, 4 వేవు బ్యాండులు. బ్యాటరీ నీరసమైనప్పుడుకూడా సంతృప్తికరంగా పనిచేస్తుంది.
ఫిలిప్స్ మైనర్: 6వాల్వులు, 4 వేవు బ్యాండులు. అన్ని స్టేషనులను గ్రహించును. మీడియమ్ వేవు మరియు షార్ట్ వేవు గ్రహణాలకు ప్రత్యేక ఏరియల్స్ కలవు.
ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ పోర్టబుల్: 7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు, 3 వేవు బ్యాండులు, అన్ని శీతోష్ణస్థితి గతులకు అనువుగా అన్ని స్టేషనులను గ్రహించును.
ఏదో రేడియో కొనడంకాదు-
ఫిలిప్స్
మీద పెట్టుబడి పెట్టండి
PHILIPS
PHR 15-B
అధికారంపొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు:
చంద్రమోహన్ & కంపెనీ, బ్రాంక్ రోడ్, కడప.
వాసవి జనరల్ ట్రేడర్స్, తిమ్మన్‌దర్ల పోస్టు, గుంతకల్.
సినీ ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ అండ్ సర్వీస్ మదనపల్లి.
వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్, విశాఖపట్నం.
సిటీ ఎంపోరియమ్, స్టేషన్ రోడ్, పవర్‌పేట పిఒ.బాపు.
కె.యస్ కోసగీ & సన్స్, వాల్‌బజార్, కర్నూలు.
సాయినాథన్ & కంపెనీ, బ్రాంక్ రోడ్, నెల్లూరు.
మోడరన్ ఆటో స్టోర్సు, కాన్వెంట్ పీథి, విజయవాడ.
విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.
నేషనల్ సౌండ్ ఎన్‌జినీరింగ్ వర్క్సు మెయిన్ రోడ్, కాకినాడ.
సిటీ ఎంపోరియమ్, రాష్ట్రపతి రోడ్, తణుకు.